
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 15, డిసెంబర్ 2025 | 16 పేజీలు



# పోలింగ్.. ప్రశాంతం

సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఒక్కొక్క వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో తొందరగా పోలింగ్ ముగిసింది. మధ్యాహ్నం ఒంటిగంటకు పోలింగ్ ముగియడంతో రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట), యాదాద్రి భువనగిరి బ్యూరో

- సూర్యాపేట జిల్లాలో 89.55 శాతం పోలింగ్ నమోదు
- నల్లగొండ జిల్లాలో 82.74 శాతం పోలింగ్ నమోదు
- యాదాద్రి జిల్లాలో 91.72 శాతం పోలింగ్
- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్లు, ఎస్పీలు
- గట్టి బందోబస్తు ఏర్పాటు
- ఊపిరి పీల్చుకున్న ఎన్నికల అధికారులు



పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం పరిధి ఆంక్షలు పకడ్బందీగా అమలు చేశారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు నిరంతరము పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ పరిస్థితిని సమీక్షించారు. నల్లగొండ జిల్లాలోని అడవిదేవులపల్లి మండలంలో 91.17 పోలింగ్ నమోదయింది. అనుమల మండలంలో 95.63 , దామరచర్ల మండలంలో 88.13 , మాడుగుల పల్లి మండలంలో 78.75 , మిర్యాలగూడ మండలంలో 84.99 శాతం, నిడమనూరు మండలంలో 64.97 , పెద్దవూర మండలంలో 81.71 , త్రిపురవరం మండలంలో 87.56 , తిరుమలగిరి సాగర్ మండలంలో 73.31 , వేములపల్లి మండలంలో 89.85 మొత్తంగా 82.74 పోలింగ్ నమోదయింది. పది మండలాలలో 2,99,576 మంది ఓటర్లు ఉండగా 2,47,859 మంది ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం మండలంలో 89.20 శాతం పోలింగ్ నమోదయింది. పెన్ పహాడ్ మండలంలో 90.95 , మునగాల మండలంలో 88.78 శాతం, మోతే మండలంలో 86.90 ,





## హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పార్టీ అధికారంలోకి రాగానే మల్లయ్య కుటుంబంలో ఒకరికి ఉద్యోగం..
- బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుంది..
- మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం మృతుని కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత..
- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

నూతనకల్.. డిసెంబర్ 14 ప్రభాతవార్త..

ఇటీవల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన ఉప్పుల మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మృతుడు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు గడవకముందే హత్యా రాజకీయాలను మొదలుపెట్టి ప్రజలను ఆగం చేస్తుందని మండిపడ్డారు.ఎన్నికల మేనిఫెస్టోలో



## రెండో విడతలో కూడా కాంగ్రెస్ ఆధిక్యత

- మెజారిటీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు కాంగ్రెస్ కైవసం
- ఉప సర్పంచ్‌ల ఎన్నిక నిర్వహించిన అధికారులు
- వివిధ పార్టీల శ్రేణుల సంబరాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతుంది. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించినప్పటికీ ముందుగా వార్డు సభ్యుల ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించారు. ఆ తర్వాత సర్పంచ్ల అభ్యర్థుల ఫలితాలను ప్రకటించాల్సి ఉండగా ఆలస్యం జరిగింది. పలు మండలాలలో రాత్రి 9 గంటల వరకు కౌంటింగ్ కొనసాగుతుంది. ఫలితాలను ప్రకటించిన తర్వాత ఉపసర్పంచ్ ఎన్నిక కూడా చేయాల్సి ఉంది. దీంతో అధికారికంగా ఫలితాలు ప్రకటించడం కొంత ఆలస్యం అవుతుంది. కడపటి వార్తలు అందేసరికి జిల్లాలో మెజార్టీ సర్పంచ్

## పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి..)

కోదాడ మండలంలో 89.04 చివేముల మండలంలో 91.99 శాతం చిలుకూరు మండలంలో 88.99 అనంతగిరి మండలంలో 91.02 పోలింగ్ నమోదయింది. మొత్తంగా 89.55 శాతం పోలింగ్ జిల్లా వ్యాప్తంగా నమోదయింది. 2,35,137 మంది ఓటర్లకు గాను 2,10,576 ఓట్లు పోలయ్యాయి. వృద్ధులు, దివ్యాంగులు, యువత, మొదటిసారిగా ఓటు వచ్చిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద సంఖ్యలో యువతీ యువకులు కనిపించారు. ఓట్లు వేసేందుకు బారులు తీరారు. మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించుకున్న యువతీ యువకులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చివేముల మండలం బండమీది చందుపట్ల గ్రామంలో పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా మోతె మండలం నామారం గ్రామంలో పోలింగ్ సరళి పరిశీలించి కౌంటింగ్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ ఆవరణలో ఉన్న ప్రతి ఒక్కరికి టోకెన్లు జారీ చేసి ఓటు వేసే అవకాశం కల్పించారు. కౌంటింగ్ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభించాలని ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ హాల్లోకి అనుమతి ఇవ్వరని తెలిపారు. మునగాల, కలకోవా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా, లక్కవరం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సూచనలు చేశారు. సూర్యాపేట ఎస్పీ నరసింహ మునగాల మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. నల్లగొండ జిల్లాలోని దామరచర్ల మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి పరిశీలించారు. దామరచర్ల మండల కేంద్రంలో ఒక బూతులో ఎక్కువ మంది ఓటర్లు ఉండడంతో ప్రిసైడింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం చేసినందుకు గాను ప్రిసైడింగ్ ఆఫీసర్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలని ఆరోలు అత్యవసరమై బయటకు వెళ్లాల్సి వస్తే ఒక గెజిటెడ్ ఆఫీసర్ కు మెటీరియల్ అప్పగించి వెళ్లాలని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఎన్నికల పరిశీలకు రాలు, జిల్లా కలెక్టర్కు వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ కూడా పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. జిల్లా పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్నందున విజయోత్సవాలు ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించవద్దని బాణాసంచా కాల్చవద్దని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ నిఘా ఉంటుందన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని పేర్కొంటూ కేంద్రాల వద్ద బందోబస్తును ఎస్పీ శరత్చంద్ర పవార్ పర్యవేక్షించారు. సూర్యాపేట జిల్లాలో 158 గ్రామ పంచాయతీల సర్పంచులకు 1462 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండో విడతలో 23 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 1287 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో విడతలో సూర్యాపేట జిల్లాలో 8 మండలాల పరిధిలో 258 పోలింగ్ స్టేషన్లను సమస్య ఆత్మక కేంద్రాలుగా గుర్తించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షించారు. 1462 పోలింగ్ కేంద్రాలను 287 ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. ఇందుకుగాను 60రూ ట్లను 63 మంది రూట్ ఆఫీసర్లను నియమించారు. ఓట్ల లెక్కింపు నిమిత్తం 165 కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలో 281 గ్రామపంచాయతీలలో 2,418 వార్డుల స్థానాలకు పోలింగ్ జరిగింది. నల్లగొండ జిల్లాలోని పది మండలాలలో ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు కలెక్టర్, సాధారణ ఎన్నికల పరిశీలకురాలు, నోడల్ అధికారులు, స్టేజ్ 1, స్టేజ్ 2, ఆర్వోలు, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లను నియమించి పకడ్బందీగా పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో మొదటి, రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

### హోరా హోరీగా సాగిన ప్రచారం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

హోరాహోరీగా సాగిన రెండో విడత సాగిన పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపు పర్వానికి ఉత్కంఠకు తెరపడింది. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పోటెత్తడంతో పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. ఇది గత ఎన్నికలతో పోలిస్తే పెరుగుదలగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల ముందు నుంచే రాజకీయ సమీకరణలు స్పష్టంగా కనిపించాయి. 71గ్రామపంచాయతీలు, 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం కావడం స్థానిక రాజకీయాల్లో పార్టీ సమీకరణల ప్రభావాన్ని చూపిస్తోంది. మిగిలిన స్థానాల కోసం ఆదివారం 542 సర్పంచ్ స్థానాలు, 4,487 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుంచే మహిళలు, యువత, వృద్ధులు క్యూల్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం తరువాత పోలింగ్ ఊపందుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, స్థానిక నాయకత్వం అంశాలే ప్రధానంగా ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు తమ స్వగ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు ఓటేసిన దృశ్యాలుస్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఇది ఓటర్లలో పాల్గొనాలనే ఉత్సాహాన్ని మరింత పెంచినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఎక్కడా పెద్దగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకపోవడంతో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. రాజకీయంగా చూస్తే, ఈ ఎన్నికలు పార్టీలకు మాత్రమే కాకుండా వ్యక్తిగత అభ్యర్థుల ప్రతిష్ఠకు కూడా పరీక్షగా మారాయి. ఒకే గ్రామంలో సర్పంచ్ ఒక పార్టీకి, ఉపసర్పంచ్ మరో పార్టీకి వచ్చే పరిస్థితులు ఏర్పడతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫలితాలు వెలువడిన తర్వాత గ్రామీణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు స్పష్టమయ్యే అవకాశముంది. మొత్తంగా, అధిక పోలింగ్ శాతం ప్రజాస్వామ్యంపై గ్రామీణ ఓటర్ల విశ్వాసాన్ని చాటుతోంది. ఫలితాలపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, ఓటర్ల తీర్పు ఎటువైపు మొగ్గు చూపిందన్నది తేలాల్సి ఉంది. ఆదివారం జరిగిన పోలింగ్ వివరాలు ఇలా...ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 140 గ్రామపంచాయతీలకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది అందులో పోచంపల్లి మండలంలో 21గ్రామ పంచాయతీలకు , ముత్తా తొందర రెండు వార్డు స్థానాల గాను 26,921 మంది ఓటర్ల గాను 256 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే భువనగిరి మండలంలో 34 గ్రామపంచాయతీలో అందులో ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రం కాగా 33 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి అదే 294 స్థానాలకు కూడా ఆదివారం ఎన్నికలు జరిగాయి 38 30 ఆరు మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సిండగా 35 65 7 మంది ఓట్లు ఓటు హక్కును వినియోగించు కున్నారు అదే బీబీనగర్ మండలంలో 34 గ్రామ పంచాయతీల గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 31 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి .అలాగే 284 వార్డు స్థానాలకు ఎన్నికల జరిగాయి. ఈ మండలంలో 4115 4 ఓటు హక్కు వినియోగించుకోవాల్సిండగా 37 605 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీల గాను అందులో ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. 232 వార్డు స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి .ఈ మండలంలో 43904 మంది ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 39769 మంది ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకున్నారు .అదే వలిగొండ మండలంలో 37 గ్రామ పంచాయతీలకు గాను 37 గ్రామ పంచాయతీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా వాటి పరిధిలోని 330 వార్డులకు ఎన్నికలు జరిగాయి. 52431 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 47840 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఐదు మండలాల్లో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి నల్లొండ జిల్లా పరిధిలో 613 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయితే అందులో 71 గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన542గ్రామపంచాయతీలకు ఆదివారం ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి జిల్లాలో 5378 వార్డు స్థానాలు ఉండగా అందులో 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఆదివారం 4487 వార్డు స్థానాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇది ఇలా ఉంటే నల్గొండ జిల్లాలో రెండో విడత 282 గ్రామపంచాయతీలకు నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో 38 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి .2418 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా అందులో 554 వార్డులు ఏకగ్రీవం కాగా ఆదివారం 1864 వార్డులకు ఎన్నికలు జరిగాయి .అదే సూర్యాపేట జిల్లాలో 181గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలయితే అందులో 23 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి .మిగిలిన 158 గ్రామ పంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరిగింది .1332 వార్డు స్థానాలకు 166 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి మిగిలిన 14 62 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్ జరిగింది .యాదాద్రి భువనగిరి జిల్లాలో 150 గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేస్తేఅందులో10గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 14గ్రామపంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి .అదే 1628 వార్డు స్థానాలకు నోటిఫికేషన్ విడుదలయితే అందులో ఇప్పటికే 171 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా 1161 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్ జరిగింది.

## హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సరిగ్గా అమలు చేసింది లేదని, ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పరిపాలన కాలంలో ఎలాంటి అత్యా రాజకీయాలకు తావు లేకుండా పరిపాలనను శుభప్రదంగా నడిపించడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలోనే ఓడిపోతామనే భయంతో హత్య రాజకీయాలను మొదలుపెట్టిందని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఇప్పటినుండి అయినా సరియైన పాలనను అందించి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కచ్చితంగా ఉద్యోగం ఇప్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికి రెప్పల కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఏ కార్యకర్త కూడా భయపడాల్సిన అవసరం లేదని మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ గుండాలు ఎన్ని అరాచకాలు సృష్టించినా, ఎన్ని ఎత్తులు వేసినా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం హర్షనీయమన్నారు. గెలుపొందిన సర్పంచులకు, వార్డు సభ్యులకు, స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన అభ్యర్థులకు శుభాభినందనలు తెలియజేశారు. రానున్న రోజులలో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలు కోరుకున్న పరిపాలన అందించడం తథ్యమని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, గుండాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టినా ఓపిక, సహనంతో, సంయమనం పాటిస్తూ ముందుకు వెళ్లేలా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, చింతల వెంకటేశ్వర రెడ్డి నరసింహారెడ్డి గుజ్జ యుగంధర్ రావు దయాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, గాజుల తిరుమలరావు, జక్కి పరమేష్, పెద్దింటి మధు, చురకంటి మధు, గాద్దుల లింగరాజు, చూడి లింగారెడ్డి, కొచ్చర్ల బాబు, బత్తుల విద్యాసాగర్, రేసు వెంకటేశ్వర్లు, జటంగి కృష్ణ, గుగులోతు కోటేష్, మహేశ్వరం మల్లికార్జున్, మండడి సోమిరెడ్డి, ఉప్పుల వీరు యాదవ్, నర్సింగ్ నాయక్, సురేందర్ నాయక్, నాగు నాయక్, కప్పల రామ్మూర్తి, పసునూటి అయోధ్య, మున్న లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడతలో కూడా కాంగ్రెస్ ఆధిక్యత

వార్డు సభ్యుల స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. సూర్యాపేట జిల్లాలో 8 మండలాలలో రెండవ విడత 181 గ్రామపంచాయతీలలో పోలింగ్ జరగాల్సి ఉండగా 23 గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలు 339 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 158 సర్పంచుల స్థానాలకు 1287 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. అనంతగిరి, చిలుకూరు, నడిగూడెం, మునగాల, కోదాద, మోతే, చివ్వెంల, పెన్ పహాడ్ మండలాలలో ఫలితాలను పరిశీలిస్తే కాంగ్రెస్ అభ్యర్థులు మెజార్టీ సర్పంచుల స్థానాలలో, వార్డు సభ్యుల స్థానాలలో గెలుపొందారు. మొదటి విడత ఫలితాలలో హవా చాటుకున్న కాంగ్రెస్ రెండో విడతలో కూడా మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంది. మొదటి విడత ఫలితాలను కాంగ్రెస్ పార్టీకి రెండో విడతలో అనుకూల పరిస్థితులను కల్పించాయి. రాష్ట్రంలో మొదటి విడతలో 60 శాతం వరకు గ్రామపంచాయతీలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ రెండో విడతలో కూడా ముందు వరుసలో నిలి చింది. సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాలలో కూడా కాంగ్రెస్ తన ఆధిక్యతను మరోసారి నిరూపించుకుంది. రెండవ స్థానములో భారత రాష్ట్ర సమితి నిలిచింది. సిపిఎం బలంగా ఉన్న మండలాల్లో ఆధిక్యతను చాటింది. ముఖ్యంగా మునగాల మండలంలోని కలకోవ, నరసింహుల గూడెం, కొక్కిరేణి గ్రామాలలో సిపిఎం బలంగా ఉండడంతో సత్తా చాటింది. నల్లగొండ జిల్లాలో 281 సర్పంచి స్థానాలలో 2,418 వార్డు సభ్యులకు పోలింగ్ జరగగా మెజార్టీ స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. పలుచోట్ల కౌంటింగ్ కొనసాగుతుంది. నల్లగొండ జిల్లాలో 10 మండలాలలో పోలింగ్ జరిగింది. రాత్రి పొద్దు పోయాక పూర్తిస్థాయి ఫలితాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు పలుచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచి ప్రథమ స్థానాన్ని ఆక్రమించగా కొన్నిచోట్ల కౌంటింగ్ కొనసాగుతుంది. నల్గొండ జిల్లాలో కూడా భారత రాష్ట్ర సమితి రెండవ స్థానానికి పరిమితమైంది. ఎన్నికలను ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అభ్యర్థులకు కలిసి వచ్చాయి. అంతేకాకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు చేపట్టిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాయి. ముఖ్యంగా కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో అభివృద్ధి పరుగులు పెడుతుంది. సూర్యాపేట జిల్లాలో రెండవ విడతలో జరిగిన ఎనిమిది మండలాలలో ఆరు మండలాలు కోదాడ నియోజకవర్గంలో ఉన్నాయి. మంత్రి, ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమ గెలుపుకు బాటలు వేశాయని గెలుపొందిన అభ్యర్థులు అంటున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఫలితాలు ప్రకటించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ అధిష్ఠానాలను కలిసి చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు.

# జీపీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు వీరే..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మండలంలో మొత్తం 21 గ్రామపంచాయతీలకు గాను రెండవ విడత ఎన్నికల అధికారులు ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో గ్రామాల వారీగా విజేతలైన వారి వివరాలు ఇలా ఉన్నాయి.... పసరమడ్ల - మిద్దెపాక ప్రియాంక (బీఆర్ఎస్), సిద్దెంకి - మడిపెల్లి సుధాకర్ (బీఆర్ఎస్), ఎర్రగొల్లపహాడ్ - చిర్ర సత్యనారాయణరెడ్డి (కాంగ్రెస్), గోపిరాజుపల్లి - తోటపల్లి రాజేశ్వరి (స్వతంత్ర), ఎల్లంల - దేవునూరి సతీష్ (బీఆర్ఎస్), యశ్వంతాపూర్ - బోళ్ల సంపత్ (బీఆర్ఎస్), పెద్దతండా(ఎం) - గుగులోతు స్వరూప (స్వతంత్ర), వెంకిర్యాల - గొల్లపల్లి అలేఖ్య (బీజేపీ), చౌడారం - కర్ల పద్మ (స్వతంత్ర),



శామీర్‌పేట - గనిపాక వనిత (కాంగ్రెస్ రెబల్), అడవికేశ్వాపూర్ - భూరెడ్డి చైతన్య (బీఆర్ఎస్), చీటకోడూరు -కూకట్ల యాదగిరి (బీఆర్ఎస్), మరిగడి - కె.పరుశరాములు (కాంగ్రెస్), ఓబుల్‌కేశ్వాపూర్ - జనార్దన్‌రెడ్డి (కాంగ్రెస్),



పెద్దపహాడ్ - గద్ద చంద్ర శేఖర్ (బీఆర్ఎస్), పెద్దరాంచర్ల - వల్లాల మల్లేశం (కాంగ్రెస్), పెద్దతండా (వై) - తేజావత్ నర్సింహా (ఏకగ్రీవం), కాగా, పెంబర్తి - చిన్నబోయిన రేఖ రాజు 16ఓట్లతో విజయం సాధించినట్లు తెలుపగా టీఆర్ఎస్ అభ్యర్థిని బాల్దెవిజయ రీకౌంటింగ్ కోరగా రీకౌంటింగ్‌లో కూడా రేఖరాజు విజయం సాధించినట్లు తెలిపారు. ఇంకా కొన్ని గ్రామాల కౌంటింగ్ వివరాలు తెలియాల్సి ఉంది.

## ఓటుహక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ నాయకులు

**జనగామ టౌన్, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో రెండవ విడతలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటుహక్కును రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి దివ్యరెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ గొండ కృష్ణ రెడ్డి, ముఖ్య గ్రామకాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి తాండ్ర శ్యామల ప్రవీణ్, సీనియర్ నాయకులు గద్ద లక్మణ్,సాదం మధుసూదన్, బనుక సిద్దిరాజ్ యాదవ్,పత్తి నరేందర్, సాదంచిన్న, గద్ద నవీన్, మహేష్, రాజు, ప్రకాశ్, భాను, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విజేతలైన సర్పంచ్‌ల వివరాలు

**బచ్చన్నపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం 26 గ్రామపంచాయతీలకు రెండవ విడత సర్పంచ్ ఎన్నికలు ఆదివారం జరిగాయి. కాగా, వీటిలో విజేతలైన సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి.బచ్చన్నపేట మండలంలోని వివిఎస్ఆర్‌నగర్ - గొడుగు రేణుక కమలకర్ (కాంగ్రెస్), ఆలీంపూర్ - పాకాల నాగలక్ష్మీ (బిఆర్ఎస్),బండనాగారం - ఇజ్జగి రాములు (కాంగ్రెస్), బసిరెడ్డిపల్లి - చెప్పాల వజ్రమ్మ (కాంగ్రెస్), బోనకల్లూరు - చిక్కుడు కల్పనకృష్ణ (కాంగ్రెస్), చిన్నరామన్ చర్ల - ఎండి.ఆజాం (బిఆర్ఎస్),దుబ్బకుంటపల్లి - కొంతం చంద్రకళ స్వామి (బిఆర్ఎస్),గంగాపూర్ - జిల్లెల బాస్కర్‌రెడ్డి (బిఆర్ఎస్)గోపాల్‌నగర్ - పెరబోయిన కాళ్యణి పరుశరాములు (బిఆర్ఎస్), ఇటికాలపల్లి - జెరిపోతుల రాజు (కాంగ్రెస్),కట్కూర్ - బల్ల రవీంద్రనాథ్ (బల్ల రవి)(కాంగ్రెస్),కేసిరెడ్డిపల్లి - అర్రె రవి (బిఆర్ఎస్),కొడవటూరు - నీలకవిత మురళి (బిఆర్ఎస్),కొన్నె - కొడురు స్వర్ణలత (బిఆర్ఎస్),లక్ష్మాపూర్ - నూకల కల్పన రాజిరెడ్డి (బిఆర్ఎస్), లింగంపల్లి - మద్దికుంట రాధరెడ్డి (బిఆర్ఎస్), మన్‌సాన్‌పల్లి - గీస సందీప్ (బిజెపి),నాగిరెడ్డిపల్లి - బంగారు రవిందర్ (బిఆర్ఎస్), నక్కవనిగూడెం - పోతుల వెంకటేష్ (బిఆర్ఎస్), నారాయణపురం - పరిదే స్వప్న (కాంగ్రెస్),రామచంద్రపురం - బోందుగుల వినయ్ (ఏకగ్రీవం),సాల్వాపూర్ -మిద్దెల శ్రీధర్‌గౌడ్ (బిఆర్ఎస్)లు సర్పంచ్‌లుగా గెలుపొందారు. కాగా, మండలంలోని బచ్చన్నపేట రీకౌంటింగ్‌తోపాటు మరికొన్ని గ్రామాలైన పడమటికేశ్వాపూర్, పోచన్నపేట, తమ్మడపల్లి గ్రామాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

**తరిగొప్పుల, డిసెంబరు 14 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ తరిగొప్పుల మండలంలో ఆదివారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. మండలంలో మొత్తం 85.48శాతం పోలింగ్ నమోదు కాగా, ఇందులో 15283 మంది ఓటర్లకు గాను 13064 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీమ్‌శర్మ, సిఐ అబ్బయ్య, ఎస్ఐ శ్రీదేవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వీరంతా పోలింగ్ సరళీ, క్యూలైన్‌లు, బందోబస్తు వంటి అంశాలను పరిశీలించడంతోపాటు పోలీస్, ఎన్నికల సిబ్బందికి పలుసూచనలు సలహాలు అందజేశారు. ఏది ఏమైనప్పటికి మండలంలోని ఏ పోలింగ్ కేంద్రంలో కూడా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో పోలీసులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



## ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్‌గా ఉన్నత విద్యావంతుడు

**రఘునాథపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చింత నరేష్ ఉస్మానియా యూనివర్సిటీలో సామాజిక సేవలో పీజీ చేసిన స్టూడెంట్‌గా గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో తాను వార్డు సభ్యుడుగా గ్రామానికి ఎన్నో సేవలు అందిస్తూనే మరోపక్క హనుమకొండలో ప్రస్తుతం ఓ ప్రైవేటు కాలేజీలో లా డిగ్రీ చేస్తున్నాడు. తన మీద నమ్మకంతో ఉప సర్పంచ్ ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రతీఒక్కరు కలిసి రావాలని కోరారు.

## భద్రతా పక్షోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా హాస్పిటల్ నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ఉద్యోగుల్లో భద్రతా అవగాహన, ఆరోగ్య అప్రమత్తత మరియు ప్రమాదాల నివారణ పట్ల బాధ్యతాభావాన్ని మరింత బలోపేతం చేయడమని శ్రీరాం పూర్ ఏరియా ఆర్‌కే-8 డిస్పెన్సరీ, డిప్యూటీ సీఎంవో, కమిటీ కన్వీనర్ డాక్టర్ పి. రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ భద్రత అనేది కేవలం నిబంధన మాత్రమే కాకుండా జీవన విధానంగా మారాలన్నారు.. ప్రతి ఉద్యోగి పని ప్రదేశంలో భద్రతా నియమాలను కఠినంగా పాటించడంతో పాటు, హెల్మెట్ తదితర భద్రతా పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఉద్యోగులే సంస్థకు అతిపెద్ద బలమని ఆయన తెలిపారు. అనంతరం ఏరియా సింగరేణి కళాకారులు ప్రదర్శించిన మానవ సేవే మాధవ సేవ అనే సందేశాత్మక నాటిక హాజరైన వారిని ఆలోచింపజేయాగ ఈ నాటిక ద్వారా ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యం, హెల్మెట్ వినియోగం అవసరం, రక్తదానం - ప్రాణదానం, అలాగే ఆరోగ్యం మరియు భద్రత పట్ల అవగాహన వంటి అంశాలను అత్యంత ప్రభావవంతంగా ప్రదర్శించారు. తొలుత తనిఖీ బృందం ద్వారా ఏరియా హాస్పిటల్‌ను సమగ్రంగా తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, శుభ్రతా నిర్వహణ మరియు భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పి. హరిశంకర్ రావు, డీజీఎం (ఐట్), కార్పొరేట్, డాక్టర్. పి. శేషగిరి రావు, మణుగూరుఎస్.ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి. డి. వెంకట రామారావు,, ఈ. శ్రీనివాస్, మేకల ఈశ్వర్, వి. మదన్ నాయక్ గారు, డాక్టర్ జ్యోతిర్మయి ఎస్. రమేష్ జి. శివప్రసాద్, డాక్టర్ సురేష్ డాక్టర్. ఇన్నయ్య, డాక్టర్ కే.వెంకట రమణయ్య, ఏరియా హాస్పిటల్ వైద్య, పారా వైద్య సిబ్బంది, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాల వారీగా గెలుపొందిన సర్పంచ్‌లు

**తరిగొప్పుల, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



రెండో విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో భాగంగా తరిగొప్పుల మండలంలో 15గ్రామాలకు గాను రెండుస్థానాలు ఏకగ్రీవం కాగా, ఆదివారం 13గ్రామాలకు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారిలో తరిగొప్పుల సర్పంచ్‌గా అర్జుల జ్యోతి (కాంగ్రెస్), అక్కరాజుపల్లి సర్పంచ్‌గా మంచినీళ్ళ రాజు (బిఆర్ఎస్), పోతారం సర్పంచ్‌గా సుంకు అంజయ్య (కాంగ్రెస్), అబ్దుల్‌నాగారం సర్పంచ్‌గా కావటి సుధాకర్ (కాంగ్రెస్), అంకుశపూర్ సర్పంచ్‌గా బైకని రమ(కాంగ్రెస్), భోజ్యతండా సర్పంచ్ గా లావుడ్య సుగుణ (కాంగ్రెస్), బొంతగట్టు నాగారం సర్పంచ్‌గా కుర్రె మల్లయ్య (స్వతంత్ర), బొత్తలపర్రె సర్పంచ్‌గా భూక్య రవి (బిఆర్ఎస్), జాలుబాయ్ తండా సర్పంచ్‌గా సభవత్ అల్పతి నాయక్(కాంగ్రెస్), మరియపురం సర్పంచ్‌గా యెరువ సుజాత(కాంగ్రెస్), నర్సాపూర్ సర్పంచ్‌గా కొండ్ర తార (కాంగ్రెస్), సోలిపురం సర్పంచ్‌గా దండెం శ్రీనివాస్ (బిఆర్ఎస్), వాచ్య తండా సర్పంచ్‌గా గుగులోత్ లలిత(బిఆర్ఎస్) గెలుపొందారు.

- ఏకగ్రీవ సర్పంచ్‌లు..:మాన్సింగ్ తండా సర్పంచ్ కత్తుల కొమురయ్య (కాంగ్రెస్), కొత్త తండా సర్పంచ్ భూక్య సమ్మయ్య (బిఆర్ఎస్)లు గెలుపొందారు.

## ఎమ్మెల్యే కడియంశ్రీహరిని కలిసిన సర్పంచ్ నీల కర్ణాకర్

**చిల్పూర్, డిసెంబరు 14 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ సర్పంచ్ నీల కర్ణాకర్ ఆదివారం నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కడియం శ్రీహరి ఆశీస్సులు తీసుకున్నారు. బుగులు వెంకటేశ్వరస్వామి ఛైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, ఉపసర్పంచ్ మాలోత్ రాజు శ్రీలత, కాంగ్రెస్ సినియర్ నాయకులు కేషిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, పంగ సంబారాజు, రవిబాబు, పిట్టల బాలరాజు, భవాని గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 89.20 శాతం పోలింగ్ నమోదు

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 16 గ్రామ పంచాయతీలకు గాను బృందావనపురం గ్రామపంచాయతీ ఏకగ్రీవమైనది. 15 గ్రామ పంచాయతీల సర్పంచులకు 138 వార్డుల స్థానాలకు పోలింగ్ జరిగింది. మండల వ్యాప్తంగా 89.20 పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మండలంలో 22,862 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 11,623 మంది, పురుషులు 11,238 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 20,393 ఓట్లు పోల్ అయినట్లు అధికారులు తెలిపారు. వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో త్వరగా పోలింగ్ పూర్తయింది. ఉదయం ఏడు గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ కట్టారు. ముందుగా ఓట్లు వేసి తమ పనులకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం 12 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. అందుబాటులో ఉన్న



వారంతా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు కూడా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓట్లు వేశారు. ప్రతి ఓటు ఎంతో విలువైనది కావడంతో ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 100 మీటర్ల దూరంలో ఉండాలనే ఆంక్షలు కఠినంగా అమలు చేశారు. డి.ఎస్.పి, సిఐలు, ఎస్సైలు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించారు. అదనపు పోలీస్ సిబ్బందిని కేంద్రాల వద్ద నియమించారు. మండలంలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో పోలింగ్ నిమిత్తం 550 మంది సిబ్బందిని నియమించారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగగానే రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించారు. ముందుగా వార్డు సభ్యుల ఫలితాలను ప్రకటించారు. ఆ తర్వాత సర్పంచ్ అభ్యర్థులకు పోలైన ఓట్లను లెక్కించారు. ఎంపీడీవో మల్సూర్ నాయక్, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్ తదితర అధికారులు పోలింగ్ కేంద్రాలను మానిటరింగ్ చేశారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నారు. ఈసారి యువత ఎక్కువ శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారు కూడా దూర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామాలకు చేరుకొని ఓటు వేశారు. ప్రతి ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించుకోవడంతో యువత సైతం ఓటు వేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..
## మండలంలో 86.09 పోలింగ్ నమోదు.

**కోదాడ ,డిసెంబర్ 14, ప్రభాతవార్త**

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల లో మండల వ్యాప్తంగా 86.09 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలో 16 గ్రామాలకు కూచిపూడి, చిమ్మిరియాల గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 14 గ్రామ పం చాయతీల్లో అభ్యర్థులు బరిలో నిలవగా ఆదివారం ఎన్నికలు శాంతంగా ముగిసాయి. మండలంలో 28107 ఓట్లకు 24196 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించిన ఎన్నిక ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికల నిర్వహణలో జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, పీవోలు, ఓపిఓలు పాల్గొన్నారు. ఎన్నిక సరళిని తాసిల్దార్ వాజిద్ అలీ, , ఎంపీడీవో ఇషాక్ , డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.

## నడిగూడెం సర్పంచ్ గా శ్రీనివాస్

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**



నడిగూడెం సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి దున్న శ్రీనివాస్ గెలుపొందారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి దున్న సుధాకర్ పై 707 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దున్న శ్రీనివాస్ కు 1747 ఓట్లు రాగా సుధాకర్ కు 1,040 ఓట్లు వచ్చాయి. సిపిఎం కూడా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ కు మద్దతు తెలిపింది. దీంతో మంచి మెజార్టీతో గెలుపొందారు. 12 వార్డులకు 8 వార్డులు కాంగ్రెస్ గెలుచుకోగా నాలుగు వార్డులను భారత రాష్ట్ర సమితి గెలుచుకుంది. శ్రీనివాస్ గెలుపుతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గెలుపు పట్ల హర్షం ప్రకటించారు.

## మెజారిటీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ కైవసం

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. 16 గ్రామ పంచాయతీలకు గాను మూడు గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవమయ్యాయి. బృందావనపురం, చాకిరాల, శ్రీరంగాపురం గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. నడిగూడెం, వేణుగోపాలపురం, చెన్నకేశవపురం, రత్నవరం, రామాపురం సర్పంచ్ లుగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. సిరిపురంలో కాంగ్రెస్ నుండి ఇద్దరు అభ్యర్థులు పోటీ పడగా వెంపటి రామారావు గెలుపొందారు. ఈకే పేటలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గెలుపొందారు. ఈకే పేట తండాలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. రెండు మూడు గ్రామపంచాయతీల్లో సర్పంచి అభ్యర్థుల కౌంటింగ్ కొనసాగుతుంది. పూర్తిస్థాయి ఫలితం వచ్చేసరికి మరి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఏది ఏమైనాప్పటికీ మండలంలో మెజార్టీ సర్పంచుల స్థానాలు వార్డు సభ్యుల స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

## పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మునగాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

పోలింగ్ బూతుల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి చివరి ఫలితం వరకు అధికారులు తగిన జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు, ఆదివారం మండల పరిధిలోని కలకోవ, మునగాల గ్రామం లో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఎన్నికల అధికారులను పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వృద్ధులకు ఇబ్బందులు కలగ కుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమం లో ఆర్ఓ లు అమృతరెడ్డి, శోభన్ బాబు , స్థానిక తహసిల్దార్ సరిత , ఆర్ ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 88.78 పోలింగ్ నమోదు

**మునగాల ,డిసెంబర్ 14, ప్రభాతవార్త ;**



రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మునగాల మండలంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల లో మండల వ్యాప్తంగా 88. 78 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. మండలంలో 22 గ్రామాలకు ఈదుల వాగు తండా గ్రామ పంచాయతీ ఏకగ్రీవం కాగా 21 గ్రామపంచాయతీలో అభ్యర్థులు బరిలో నిలవగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించారు. మండలంలో 35945 ఓట్లకు 31913 అంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 15,468 మంది పురుషులు 16,445 మహిళలు ఓటు వేసి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహించిన ఎన్నిక ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మునగాల మండల కేంద్రంలో 105 సంవత్సరాలు కలిగిన వృద్ధురాలు బంగారవు ఈశ్వరమ్మ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం జరిగింది. మండలంలోని సమస్య ఆత్మక గ్రామాలుగా గుర్తించిన గ్రామాలపై భారీ బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, పీవోలు, ఓపిఓల విధి నిర్వహణలో పాల్గొన్నారు. ఎన్నిక సరళిని తాసిల్దార్ సరిత, ఆర్ఐ రామారావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.




## సరిపడ యూరియా సరఫరా చేయాలి

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**

యాసంగి సీజన్ కు సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. యాసంగి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. పొలాలు దున్ని కరిగట్లు చేస్తున్నారు. నాట్లు వేసేందుకు నారుమల్లు పోశారు. విత్తనాలను సిద్ధం చేసుకున్నారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీల కొరత కారణంగా విత్తనాలను వెద జల్లుతున్నారు. శ్రీ వరి సాగుకు ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ పనులు వేగవంతం చేశారు. వచ్చే ఫిబ్రవరి మాసం నుండి యూరియా రైతులకు ఎక్కువ మొత్తంలో అవసరం ఉండనున్నందున ఇప్పటినుంచే కొరత లేకుండా సరిపడ యూరియా అందించాలని రైతులకు కోరుతున్నారు. వానాకాలం సీజన్లో యూరియా కొరతతో నానా అవస్థలు పడ్డారు. తెల్లవారుజామున ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ముందు క్యూలో గంటల తరబడి నిలబడి ఒక యూరియా కట్ట తీసుకొని ఇంటి ముఖం పట్టారు. ఇక యాసంగి సీజన్ లో కూడా ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ప్రభుత్వము ముందస్తు చర్యలను తీసుకోవాలని రైతుల కోరుతున్నారు. యూరియా కొరతతో నష్టాలు జరిగే ప్రమాదం ఉన్నందున జాగ్రత్త పడాలంటున్నారు.

## ధనుర్మాస వేడుకలు

**నడిగూడెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త**

:మండలంలోని పలు దేవాలయాలలో ఈనెల 16 నుంచి వచ్చే నెల 16 వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయాలలో ధనుర్మాస వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజు సుప్రభాతము, ప్రాత కాలార్చన, విష్ణు సహస్రనామార్చన, గోదాష్టోత్తరము తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతిరోజు తిరుప్పావై చదవనున్నారు. ధనుర్మాస ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీల సభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధనుర్మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించి న ఎస్పీ



**మునగాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మాధవరం, కలకోవ, మునగాల గ్రామాలలో రెండవ విడత లో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలపోలింగ్ ప్రక్రియను ఆదివారం జిల్లా ఎస్పీ నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను, పోలీసు బందో బస్తును ఆయన పరిశీలించారు, పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును ఉపయోగించుకుని బయటకు వస్తున్న వృద్ధునితో మాటకలిపి వృద్ధుని అనుభవాలను ఆయన అడిగి తెలుసుకున్నారు., ఓటు వేసినట్లు వృద్ధుడు సంతోషం వ్యక్తపరిచారు. ఎన్నికల ఫలితాల అనంతరం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు చెలరేగకుండా స్థానిక పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ స్థానిక పోలీసులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్లో ప్రముఖుల సందడి

ి నాగర్జుసాగర్. ప్రభాతవార్త ,డిసెంబర్, 14 :నాగార్జునసాగర్



రెండు రోజులుగా ప్రముఖుల సందడి నెలకొంది. నాగార్జునసాగర్ ఆంధ్ర ప్రాంతంలోని ఏ పీ ఆర్ జె సి లో శని, ఆదివారాలలో కళాశాల సర్వోత్సవాలు నిర్వహించారు. ఈ కళాశాలలో 1975 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు చదువుకున్న విద్యార్థులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరైనారు. దీంతో సాగర్లోని ఆంధ్ర ప్రాంతం, తెలంగాణ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు గెస్ట్ హౌసులు అతిథులతో నిండిపోయాయి. ఈ కళాశాలలో చదువుకొని ఐఏఎస్,ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి ఉన్నత పదవుల్లో ఉన్నటువంటి వారందరూ ఈ కళాశాల స్వర్ణోత్సవాలకు హాజరు కావడంతో నాగార్జునసాగర్ లో ఉన్నత స్థాయి అధికారుల సందడి నెలకొంది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య



కార్యదర్శి రామకృష్ణారావు ఆదివారం నాడు నాగార్జునసాగర్ కు చేరుకొని ఈ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం హిల్ కాలనీలోని తెలంగాణ టూరిజం విజయ విహార్ గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు గడిపారు. సాగర్ కి వచ్చిన వారిలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజి, రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. రిటైర్డ్ డిజిపి మహేందర్ రెడ్డి కళాశాల సర్వోత్సవాల కార్యక్రమంలో పాల్గొని అనంతరం సాగర్లోని బుద్ధవనాన్ని తన క్లాస్మేట్స్ తో కలిసి సందర్శించారు. వీరికి బుద్దవనం అధికారులు శాసన,రవిచంద్రలు బుద్దవనం విశేషాలను తెలియజేసి బుద్ధ వనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. వీరితోపాటు నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్, జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,పెద్దవూర రెవెన్యూ ప్రోటోకాల్ ఆర్ ఐ దండా శ్రీనివాస్ రెడ్డి, విజయ విహార్ మేనేజర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# స్థానికం ప్రశాంతం.

బీబీనగర్, డిసెంబర్ 14 ప్రభాతవార్త



:మండల వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిస్తాయి. మండలంలో 34 గ్రామపంచాయతీలకు గాను నాలుగు గ్రామపంచాయతీ లు మండల వ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో భాగంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మండల కేంద్రంలోని ఈకో ఫ్రెండ్లీ పోలింగ్ బూత్ ను జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి తో పాటు పలువురు అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు సందర్శించారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ లుగా మంది కాంగ్రెస్ 16 పార్టీ నుండి, బీఆర్ఎస్ 10 పార్టీ నుండి బిజెపి. 1 మంది స్వతంత్రం 6 మంది గెలుపొందారు. రాత్రి పొద్దుపోయే వరకు బీబీనగర్ ఫలితాలు వెల్లడించలేదు.1. రావిపహాడ్ తండా ఏకగ్రీవం బానోత్ శంకర్ నాయక్. (బీఆర్ఎస్ పార్టీ)2. రామునిగుండ్ల తండాఏకగ్రీవంబానోత్ గోపి నాయక్ (కాంగ్రెస్ పార్టీ)3. ఎర్రబేటు తండాఏకగ్రీవంబానోత్ సరోజ, (కాంగ్రెస్ పార్టీ) 4. పల్లెగూడెంఏకగ్రీవంఅప్పారెడ్డి బలరాం రెడ్డి.(కాంగ్రెస్ పార్టీ).5. బీబీనగర్ :6. రహీంఖాన్ గూడ : నవ్య శ్రుతి అరవింద్ (టిఆర్ఎస్)7. వెంకిర్యాల : చింతల నాగమణి లక్షీ ్మనారాయణ (బీఆర్ఎస్)8. మక్త అనంతారం : ధర్నా బోయిన కేలేందర్ (కాంగ్రెస్)9. పడమటి సోమారం : బద్దం అంజయ్య. (బీఆర్ఎస్)10. బ్రాహ్మణపల్లి : కొలను వాణి కృష్ణారెడ్డి. (బీఆర్ఎస్)11. లక్షి ్మదేవిగూడెం :కొక్కల కొండ భాను సుధాకర్ (కాంగ్రెస్)12. రాఘవాపూర్ : సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్ (కాంగ్రెస్)13. జమీలా పేట : బండారి మహేందర్ (కాంగ్రెస్)14. జియాపల్లి : ఎరుకల జమున బాలకృష్ణ (బీఆర్ఎస్)15. జియాపల్లి తండా : ధరావత్ గోవింద్ (బీఆర్ఎస్ )16. కొండమడుగు : కడెం పాండురంగం (బిజెపి)17. మహాదేవ్ పూర్ : దండెం అనిత ప్రభాకర్ (కాంగ్రెస్)18. జైనపల్లి : నక్కిర్త హేమలత గణేష్ (బీఆర్ఎస్)19. రాయరావు పేట : బొర్ర రమేష్ (స్వతంత్ర)20. నెమరగోముల : ఎర్రబోతు స్వర్ణలత. క్రిష్ణ (కాంగ్రేస్)21. మీది తండా : రమావత్ సురేష్. ( కాంగ్రెస్ )22. గూడూరు : బింగి అలివేలు శ్రీనివాస్ (కాంగ్రెస్)23. అన్నంపట్ల : రావుల రాజు (స్వతంత్ర)24. గుర్రాలదండి : ధరావత్ గోపి (కాంగ్రెస్)25. నీల తండా : భానోతు శాంతి రమేష్ (బీఆర్ఎస్)26. పెద్ద పలుగు తండా: భానోత్ లీలా జగన్నాథం. ( స్వతంత్రం)27. జంపల్లి : ఏర్పుల మనోహర నాగరాజు( కాంగ్రెస్)28. చిన్నరావులపల్లి : కొమెరి శ్రీకాంత్ (బీఆర్ఎస్)29. బట్టుగూడెం : దాసమొని లత శ్రీశైలం (స్వతంత్ర)30. రుద్రవెల్లి : జిలకపల్లి సరళ అశోక్ రెడ్డి (కాంగ్రెస్ )31. ముగ్దంపల్లి : సిగ నరేష్. ( స్వతంత్ర)32. గొల్లగూడెం : పర్వతి మాధవి కూమర్ (కాంగ్రేస్)33. మధారం: మందడి వెంకట్ రెడ్డి ( కాంగ్రెస్ )34. రావిపహాడ్: మేడబోయిన వెంకటేష్ (స్వతంత్ర)

## నాగార్జున సాగర్ వార్త

# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 14:**

రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా అనుమల మండలంలో 19 గ్రామపంచాయతీలో ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 24 గ్రామపంచాయతీలు కాగా అందులో కాశి వారి గూడెం, నాయుడుపాలెం, శ్రీనాథపురం, పంగవాని కుంట తండా గ్రామాలు ఏకగ్రీవం కాగా పేరూరు గ్రామంలో గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించారు. అనుముల మండలంలో 19 గ్రామ పంచాయతీలో 20,349 ఓట్లకు గాను 18,587 మంది ఓటు హక్కును వినియోగించుకోగా అందులో పురుషులు 9,083 మంది మహిళలు, 9,503 మంది, ఇతరులు ఒక్కరు తమ ఓటును వినియోగించుకున్నారు. అనుముల మండలంలో 91.34 శాతం ఓటు నమోదు అయింది. అనుముల మండలంలో గెలుపొందిన సర్పంచులు1. ఇబ్రహీంపేట ఎడవల్లి వంశీకృష్ణారెడ్డి ( కాంగ్రెస్) 2. కొత్తపల్లి అలుగుల బ్రహ్మానందరెడ్డి (కాంగ్రెస్)3. వీర్లగడ్డ తండా కొప్పుల రమణ (టిఆర్ఎస్) 4. కుపాస్పల్లి మల్ల వేణుగోపాల్ (స్వతంత్ర అభ్యర్థి) 5. అజారి గూడెం కూన్ రెడ్డి రెడ్డి భాస్కర్ రెడ్డి (టిఆర్ఎస్)6. చల్మారెడ్డి గూడెం జానపాటి అనూష (కాంగ్రెస్)7. కొట్టాల బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (స్వతంత్ర అభ్యర్థి) 8. మదారి గూడెం రీక్కల వసంత (కాంగ్రెస్) 9. తిమ్మాపురం అయితే బోయిన యాదమ్మ (కాంగ్రెస్) 10. అన్నారం కట్టా లక్ష ్మమ్మ (కాంగ్రెస్) 11. చింతగూడెం తగుళ్ల అంజయ్య (స్వతంత్ర అభ్యర్థి) 12. రామడుగు మజ్జిగపు నర్సి రెడ్డి (టిఆర్ఎస్) 13. యాచారం కుందూరు స్వాతి (కాంగ్రెస్) 14. కొరివేని గూడెం పేర్ల సుమతి (కాంగ్రెస్) 15. మారేపల్లి వడ్డేగోని సరస్వతి (కాంగ్రెస్) 16. ముక్క మాల కుక్కల వెంకటయ్య (కాంగ్రెస్) 17. పంగవానికుంట బద్రి శీను (స్వతంత్ర అభ్యర్థి) 18. పులిమామిడి మాలే అరుణ (కాంగ్రెస్) 19. పాలెం జిల్లా హరిబాబు (కాంగ్రెస్), అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారు.



## మేటీచందాపూర్ పంచాయతీ ఎన్నికల కౌంటింగ్‌పై అనుమానాలు రీ కౌంటింగ్ కోరిన బీఆర్ఎస్ అభ్యర్థి అబ్బ

మర్రిగూడ డిసెంబర్ 14 ప్రభాతవా



మర్రిగూడ మండలం మేటీచందాపూర్ గ్రామ పంచాయతీలో ఈ నెల 11న జరిగిన పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై పలు అనుమానాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య ఆరోపించారు. కౌంటింగ్ సమయంలో మొదటి వార్డు బ్యాలెట్ బాక్స్‌ను తనను పిలవకుండా ఓపెన్ చేశారని ఆయన తెలిపారు. అలాగే కౌంటింగ్ మధ్యలో రెండు సార్లు కరెంట్ తీసివేసి, ఎలాంటి ఓటు వేయని రెండు స్లిప్‌లను కలిపినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. కౌంటింగ్ అధికారులు ప్రలోభాలకు లోనై తన ఓటమికి కారణమయ్యారని అబ్బయ్య ఆరోపించారు. ఈ ఎన్నికల ఫలితాల్లో పారదర్శకత లేదని పేర్కొంటూ, మొత్తం కౌంటింగ్ ప్రక్రియపై అనుమానం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలను పునఃపరిశీలించి రీ కౌంటింగ్ నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. ఎన్నికల న్యాయసూత్రాలకు విరుద్ధంగా జరిగిన అంశాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా నరసింహాచారి పుట్టినరోజు వేడుకలు



చండూరు, 14డిసెంబర్, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో గల గీతా విద్యాలయం కరస్పాండెంట్ పోలోజు నరసింహాచారి పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించి, ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, స్వామి, కళ్యాణ్, డేవిడ్, చనగాని కిరణ్, బి.నగేష్, శేఖర్, వెంకన్న, నరేష్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కైలాష్‌ను సన్మానించిన కురుపాటి

చండూరు, 14డిసెంబర్, ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్‌ను కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ స్వామి, సీనియర్ నాయకులు ఎలవర్తి శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన నూతన సర్పంచ్

చండూరు, 14డిసెంబర్, ప్రభాతవార్త:



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆదివారం నూతన సర్పంచ్ పాల్వాయి రమాదేవి శ్రవణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఇడికుడ సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసి, శాలువాతో సన్మానించి పుష్పగుఛ్చాన్ని అందించారు. కార్యక్రమంలో పాల్వాయి శరతన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## తేజస్విని పుట్టినరోజు వేడుకలు.....

చండూరు, 14డిసెంబర్, ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ మాజీ చైర్మన్, మాజీ ఎంపిపి తోకల వెంకన్న చంద్రకళ కుమార్తె తేజస్విని పుట్టినరోజు సందర్భంగా ఆదివారం చండూరు మున్సిపాలిటీలోగల అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ, అభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కట్ట అంజయ్యస్వామి, స్వాములు బొమ్మరబోయిన వెంకటేశం, గండూరి నగేష్, కేసాని శ్రీధర్ రెడ్డి, రామస్వామి, వెంకన్న, అయ్యప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ తండ్రి మృతికి నివాళులు





మర్రిగూడ డిసెంబర్ 14 ప్రభాతవా

యర్రగండ్లపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ గార్లపాటి యధయ్య తండ్రి గార్లపాటి ముత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే పులిమామిడి నర్సింహా రెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10,000/ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యరగండ్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదయ్యకు సంతోష్ యాదవ్ పరామర్శ



మర్రిగూడ, డిసెంబర్ 14: ప్రభాతవా

మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గార్లపాటి యాదయ్య తండ్రి గార్లపాటి ముత్తయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ముత్తయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సర్పంచ్, దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ఈ దుఃఖ సమయంలో భగవంతుడు వారికి మనోధైర్యం కలిగించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇప్పర్తి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు



మర్రిగూడ/ మునుగోడు డిసెంబర్ 14 ప్రభాతవా

ఇప్పర్తి గ్రామ పంచాయతీ పరిధిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పర్తి చర్చ్‌లో ఫాదర్‌తో కలిసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్రీ చీమల రాజు యాదవ్, ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్ యాదవ్, రేవెల్లి నర్సింహా, వార్డ్ మెంబర్ గాదె సురేష్ పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈరటి శ్రీశైలం యాదవ్, పాసు శ్రీశైలం యాదవ్, ఆడెపు అనిల్, బాకీ మహేష్, అంతటి సతీష్, రేవెల్లి యాదయ్య, బాకీ శ్రీక్రాంత్, ఆడెపు సూర్యతేజ, చీమల రాకేష్ యాదవ్, చీమల వెంకటేష్ యాదవ్, ఆవుల సంపత్ కుమార్ యాదవ్, రాపోలు నాగరాజు, ఆవుల వాసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## అంతంపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మర్రిగూడ /గట్టుప్పల్ డిసెంబర్ 14 ప్రభాత వార్త

అంతంపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చింతకింది సుధాకర్‌కు రూ.36,000/ గొడ్డేటి మల్లయ్యకు రూ.12,500/విలువైన చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదగోని వెంకటేష్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నేతలు పేర్కొన్నారు.

## సోమరాజు గూడా సోమేశ్వర శివాలయానికి రథం విరాళం

మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 14 ప్రభాతవా



అంతంపేట సోమరాజు గూడా గ్రామంలోని ప్రాచీన సోమేశ్వర శివాలయానికి రథం విరాళంగా అందజేయడానికి గార్లపాటి రాములమ్మ - నరసింహారెడ్డిల కుమారుడు గార్లపాటి కృష్ణారెడ్డి ముందుకు రావడం అభినందనీయం. ఆయన ఆర్థిక సహకారంతో దేవాలయానికి రథం చేయించటం జరుగుతోంది. ఈ పవిత్ర సేవకు గాను దేవాలయ కమిటీతో పాటు అంతంపేట సోమరాజు గూడా గ్రామ ప్రజలు అందరి తరఫున గార్లపాటి కృష్ణారెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం.

## శ్రీనివాస్‌ను సత్కరించిన బీజేపీ నేతలు



మర్రిగూడ/గట్టుప్పల్ డిసెంబర్ 14 ప్రభాత వా

అంతంపేట గ్రామంలో 8వ వార్డు మెంబర్‌గా బీజేపీ పార్టీ తరఫున గెలుపొందిన నర్రా శ్రీనివాస్‌ను బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా కప్పి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షుడు, మండల ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు, గ్రామ బూత్ నాయకులు తదితరులు పాల్గొని నర్రా శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి కలిసి పనిచేయాలని నాయకులు సూచించారు. ఇదిలా ఉండగా, అంతంపేట గ్రామంలో రేపు మధ్యాహ్నం బీజేపీ ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో 226, 227 బూత్‌లకు బూత్ అధ్యక్షులు లేనందున, కొత్త బూత్ అధ్యక్షులను నియమించే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశానికి బీజేపీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అందరూ శివాలయం వద్ద రేపు మధ్యాహ్నం తప్పకుండా హాజరుకావాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## తోబుట్టువులిద్దరూ ప్రజాప్రతినిధులే

### అక్కతమ్ముడు వార్డు మెంబర్లుగా అరుదైన విజయం



**చిట్యాల రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికల తొలి విడతలో అరుదైన రాజకీయ సంఘటన చోటుచేసుకుంది. తోబుట్టువులిద్దరూ వేర్వేరు రాజకీయ పరిస్థితుల్లో పోటీ చేసి ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన రుద్రారపు మారమ్మ మల్లయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు యాదమ్మ (పుట్టింట్లో పేరు లక్ష్మమ్మ), పద్మ, ఇద్దరు కుమారులు లింగస్వామి, లక్ష్మయ్య ఉన్నారు. కాగా వీరిలో మునుగోడు మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పగిల్ల యాదమ్మ (లక్ష్మమ్మ) కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు మెంబర్ గా పోటీ చేయగా, చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఆమె తమ్ముడు రుద్రారపు లక్ష్మయ్య కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఇద్దరూ ఆయా గ్రామాల్లో 2వ వార్డు మెంబర్లుగా గెలుపొందారు. ఇద్దరూ గ్యాస్ పొయ్యి గుర్తుపై పోటీ చేసి, సమానంగా 21 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం విశేషంగా మారింది. వేర్వేరు మండలాలు, వేర్వేరు రాజకీయ పరిస్థితులైనా, ఒకే పార్టీ, ఒకే గుర్తు, ఒకే వార్డు నంబర్, ఒకే మెజార్టీతో అక్కతమ్ముడు విజయం సాధించారు. పుట్టింట్లో లక్ష్మమ్మగా, మెట్టింట్లో యాదమ్మగా పేరు గాంచిన అక్క, లక్ష్మయ్యగా పేరున్న తమ్ముడు ఇద్దరి పేర్లలోనూ కుటుంబ బంధాన్ని చాటడంతో పాటు ఎన్నికల ఫలితాల్లోనూ కనిపించిన ఈఅరుదైన సమానత స్థానికంగా విశేష ఆసక్తిని రేకెత్తించింది. తన ఇద్దరు పిల్లలు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికకావడం ఎంతో సంతోషంగా ఉందని తల్లి మారమ్మ పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఇరువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

## ఒకే బ్యాచ్ నుంచి నలుగురు ప్రజాప్రతినిధులు..

### వెలిమినేడు చరిత్రలో అరుదైన ఘట్టం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల మండలంలోని వెలిమినేడు మేజర్ గ్రామపంచాయతీలో అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. ఒకే బ్యాచ్‌లో చదువుకున్న నలుగురు పూర్వ విద్యార్థులు ఏకకాలంలో వార్డు మెంబర్లుగా గెలుపొందడం గ్రామంలో విశేషంగా నిలిచింది. వెలిమినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన అరూరి సునీతరవి, చిర్రగోని శ్రీశైలం, చింతకింది వెంకటేశం, లోడె చిరంజీవి గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్లుగా విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం అదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నలుగురినీ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఒకే తరగతికి చెందిన నలుగురు ఒకేసారి ప్రజాప్రతినిధులుగా



ఎన్నికవడం వెలిమినేడు గ్రామ చరిత్రలో గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేస్తూ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పబ్బు చంద్రశేఖర్, ఏనుగు ఇంద్రసేనారెడ్డి, మల్లం మహేష్, కోమటి హరి, శ్రవణ్, పబ్బుగిరి లింగారెడ్డి, జక్క సుధాకర్ రెడ్డి, కర్నూరి మాధవరెడ్డి, ఆవుల నాగరాజు, కంచుకొమ్ముల స్వామి, గడ్డం నర్సిరెడ్డి, ఆకుల నగేష్, నాతి గణేష్, వరికుప్పల గణేష్, రాజశేఖర్, అంతటి వెంకటేష్, చెరుకు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 28 సంవత్సరాల తరువాత అలరించిన ఆత్మీయ సమ్మేళనం

శాలిగౌరారం. ప్రభాతవార్త. డిసెంబర్ 14.



శాలిగౌరారం లోని విజ్ఞాన జ్యోతి హైస్కూల్ లో 19961997 బ్యాచ్ విద్యార్థులు 28 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేలనం ఎంతో ఘనంగా అలరించింది. విద్యార్థులు ఆనాటి తరగతి గదుల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 28 సంవత్సరాల వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార రీత్యా స్థిర పడి నేడు కలుసుకున్న తరువాత ఆనందానికి అవదులు లేవు. ఒకరునొకరు ఆప్యాయతగా పలకరించుకొని ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేడు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సంస్కారం, భయం, భక్తి, ప్రవర్తన ఎయిర్ స్టైల్ కొరవడిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అందాకారం కాకుండా తల్లీ దండ్రులు బ్యాధ్యత వహించావలసిన అవసరం ఎంతయినా ఉందన్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, అన్నెబోయిన సుధాకర్, కొడవటికంటి సుబ్రమణ్య శర్మ, మారోజు వెంకటాచారి, పులిజాల శ్రీనివాసరావులను శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు కూతాటి రమేష్ కుమార్, లోడే పద్మ, చిత్తలూరి శ్రీనివాస్, గోదల సుమతి, జమ్ము సైదమ్మ, చాడ రాజేందర్ రెడ్డి, గుండా జగదీష్, బుడిగె సుదర్శన్, ఇదాకర్, గంధసిరి విజయ్ కుమార్, ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుండా నాగరాణి, బండారు విష్ణు, పొట్టేటి వెంకన్న, జింకల శ్రీనివాస్, తాందరి శ్రవణ్, సలాం, పంపాటి నాగలక్ష్మి, పడాల జ్యోతి, సలిబండ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14** ప్రజలు మార్పు కోరుకుంటూ ప్రజా ప్రభుత్వం రావాలని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ వర్తించాలని ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నుకొని తమ ఆశీస్సులను అందించారు, వారి ఆకాంక్షలను నెరవేరుస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నూతనంగా స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొని విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు సూచించారు. చెరువుగట్టు గ్రామ సర్పంచిగా గెలుపొందిన నేతగాని కృష్ణను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.



## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

నార్కెట్పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 14



పార్టీ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల మీద నమ్మకంతో ప్రజలు మిమ్మల్ని తమ సర్పంచ్ గా ఎన్నుకున్నారు కావున ఆ నమ్మ కాన్ని నిలబెట్టుకోవాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలోని చిన్న తుమ్మల గూడెం గ్రామ సర్పంచిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని బతుక మణెమ్మను ఆదివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవకు వెనుకాడ కూడదని, నిస్వార్థ భావంతో సేవలు అందించాలని సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో మా ఎంపీటీసీ ఉండ లింగారెడ్డి భాగ్యమ్మ, మాజీ సర్పంచ్ రాజు, అభిమానులు కార్యకర్తలు పాల్గొని నూతన సర్పంచుకు శుభాకాంక్షలు తెలిపారు.




## పెద్దకాపర్తి సర్పంచి కాటంకు భారీ ఆధిక్యం

### పెద్దకాపర్తిలో అత్యధికంగా 754 ... బోయగుబ్బలో అత్యల్పంగా 49 ఓట్ల మెజారిటీ



**చిట్యాల రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ సర్పంచిగా కాటం వెంకటేశం 754 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. గ్రామంలో మొత్తం 2605 మంది ఓటు హక్కు వినియోగించుకోగా కాంగ్రెస్ బలపర్చిన కాటం వెంకటేశం బ్యాటు గుర్తుపై పోటీ చేసి 1381 ఓట్లు సాధించారు. సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ మద్దతుదారుడు ఆవుల జానయ్య యాదవ్ ఉంగరం గుర్తుకు 627 ఓట్లు వచ్చాయి. దీంతో కాటం వెంకటేశం 754 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. మండలంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన సర్పంచిగా తొలిస్తానంలో నిలిచారు. అదే విధంగా బోయగుబ్బ గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి రేగులగడ్డ స్వామి 49 ఓట్ల మెజారిటీ సాధించి చివరి స్థానంలో నిలిచారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి

చిట్యాల రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మాదగోని దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందగా సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి దుర్గయ్య చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గయ్య పాలసంఘం చైర్మన్ గా, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శిగా మంచి పేరు పొందారని, గ్రామంలో పేదల పక్షాన ఇళ్ల స్థలాల సాధన కోసం జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన వెంట దుర్గయ్య, భిక్షపతి, యాదయ్య, శివప్రసాద్, నీలమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

## బొంగోనిచెర్వు సర్పంచ్ ఆశయ్యను సన్మానించిన రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బొంగోనిచెర్వు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన కట్ట ఆశయ్యను ఆదివారం వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి దిశగా సర్పంచ్ ఆశయ్య సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పాలన అందిస్తూ గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.

# నల్లగొండ వార్త

## ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

### 7 వార్డులో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### పాల్గొన్న గుమ్ముల మోహన్ రెడ్డి,అబ్బగోని రమేష్ గౌడ్

**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 14** నల్గొండ పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు ఆదివారం నల్లగొండ పట్టణంలోని 7వ వార్డు లాయిస్ నగర్ లో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ స్థానిక వార్డు ఇన్చార్జి గుండగోని సాయితో కలిసి ఒర్సు శ్రీను నర్సమ్మ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్లగొండ నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు కాక నల్లగొండ పట్టణంలోనే 550 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 70 శాతం ఇండ్లు నిర్మాణ దశలు ఉన్నాయని, ఇవన్నీ రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం చేసిన శ్రీను నర్సమ్మ దంపతులను అభినందించారు.నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ లాయిస్ నగర్ లో ఒర్సు శ్రీనునరసమ్మ దంపతులు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని ఎంతో అందంగా నిర్మించుకున్నారని



తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అపోహలు వీడి ఒకసారి లాయిస్ నగర్ లో ఒర్సు శ్రీను దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని పేర్కొన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే నల్గొండ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్జ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబా, కత్తుల కోటి,ఖలీల్, ఎండి జావిద్, యాదయ్య, పిల్లి రమేష్ యాదవ్, అశోక్, పాదం అనిల్ , యువజన కాంగ్రెస్ నాయకులు గాలి నాగరాజు, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురి పార్టీ ప్రాథమిక సభ్యత్వం రద్దు

### కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్

**కేతేపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 12** గత కొద్ది రోజులుగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్న పలువురిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ ఈ మేరకు ఆదివారం మండల కేంద్రమైన కేతేపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేతపల్లి మండలం కోట పుల్లయ్య చీకటి గూడెం భయ్యా అంజయ్య కొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కుమ్మరి నాగయ్య మాజీ సర్పంచ్ కొర్లపాడు వీరిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. వీరికి పార్టీకి ఇకనుండి ఎటువంటి సంబంధం లేదు. మీరు పార్టీ గుర్తును గానీ లోగో గాని పార్టీ నాయకుల ఫొటోస్ గాని ఉపయోగించకూడదు జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు నేను కేతేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ పత్రిక మిత్రులకు తెలియజేయునది ఏమనగా..గతకొన్ని రోజులుగా జరగనున్న స్థానిక సస్థలం ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నవారు అందుగ్గాను సస్పెన్స్ చేయడం జరిగింది..1) కోట పుల్లయ్య ( చీకటి గూడెం ) ..2) భయ్యా అంజయ్య (కొర్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు) ..3) కుమ్మరి నాగయ్య (మాజీ సర్పంచ్ కొర్లపహాడ్ )వీరిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి రద్దు చేస్తూ నిర్ణయం చేస్తున్నాను వీరికి పార్టీకి ఇకనుండి ఎటువంటి సంబంధం లేదు వీరు పార్టీ గుర్తును గాని లోగో గాని పార్టీ నాయకుల ఫొటోస్ గాని ఉపయోగించజడానికి వీలు లేదు..ఇట్లు కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్

## ప్రజా ప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మండలంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను మండలంలోని అక్కనపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన వారిని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాయం శ్రీధర్ రెడ్డి, గాయం శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ ముద్దం నిర్మల, కోణం సత్యనారాయణ, ముద్దం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించండి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14



నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో కొలువైన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, కాలభైరవ స్వామి, దుర్గాదేవి సమేతంగా విభిన్న ఉపాలయాలతో నూతనంగా పట్టణ కేంద్రానికి చెందిన గురిజ అశోక్ స్వామి నిర్మించిన దేవాలయాల అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించాలని, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను కోరారు ఆలయ నిర్వాహకులు. ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ జెరిపోతుల భరత్ కుమార్, మట్టిపల్లి శ్రీనివాస్, వడ్డే గోని రామలింగాలను ఆలయంలో ప్రత్యేకంగా సన్మానం చేసి ఆశీస్సులను అందజేశారు. సకల దేవతల కృపతో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ,ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లి నరసింహచారి, నాయకులు,కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14** రోడ్డు ప్రమాదంలో ఎదిగిన కుమారుడి కోల్పోయి చింతిస్తూ బాధపడుతూ జీవిస్తున్న ఆ కుటుంబానికి ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్ సభ్యులు తమ ఆర్థిక సహాయంతో అండగా నిలిచారు. మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన బొంతల యాదయ్య మనవడు ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మరణించారు. కూతురికి తీరని శోకం మిగిల్చిపోయిన మనవడి కుటుంబాన్ని చూసి ఆ తండ్రి మరింతగా విలపించారు. నిరుపేదలైన ఊరి ఆడిబిడ్డ కొడుకు మృతి చెంది పుట్టెడు దుఃఖంలో ఉండి పేదరికంతో సతమతమవుతున్న ఆ కుటుంబానికి ఎస్ సి వి ఎన్ ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు భవిష్యత్తులో,తన ఇంటి నిర్మాణానికి 50వేల రూపాయలు కూడా అందిస్తామని చెప్పి భరోసా కల్పించారు పౌండేషన్ సభ్యులు. వారి దాతృత్వానికి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో మంచి గుర్తింపు సాధించాలి

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14** సేవా కార్యక్రమాలకు మారుపేరైనటువంటి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చక్కటి సేవా కార్యక్రమాలతో అందరికీ సేవలందిస్తూ మంచి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు నార్కెట్పల్లి వాసవి క్లబ్ చారిటెడ్ ప్రెసిడెంట్ దేవర శెట్టి నారాయణ. నార్కెట్పల్లి వాసవి క్లబ్ నూతన కార్యవర్గానికి ఆయన శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి మాట్లాడారు. నూతన అధ్యక్షులుగా మంచి కంటి సంతోష్ కుమార్,సెక్రెటరీగా పసునూరి సంపత్, కోశాధికారిగా గర్రె వెంకన్న, జోన్ చైర్మన్గా పల్లెర్ల ప్రవీణ్ కుమార్ లు ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అందర్నీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోటగిరి రామకృష్ణ, పసునూరి శ్రీనివాస్, పాల్వాయి ప్రసాద్, బిళ్ళకంటి శ్రీకాంత్ , బొశెట్టి శ్రీనివాస్,స్థానిక ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలి...

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14



మార్పు కోసం అవకాశం ఇవ్వాలి అంటూ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జేరిపోతుల భరత్ కుమార్ చేసిన విజ్ఞప్తిని మన్నిస్తూ ప్రజలు భారీ మెజార్టీతో అతనికి సర్పంచ్ పదవిని అందజేశారు. యువత రాజకీయాల్లోకి వచ్చి పదవులను చేపట్టి గ్రామ అభివృద్ధిని మరింత ఉరకలెత్తించాలంటూ నార్కట్పల్లి ఆర్యవైశ్యులు ఆదివారం ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఆర్యవైశ్య యువ నాయకులు అర్చకుల చేత వేద ఆశీస్సులు అందింపజేశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించి గ్రామ అభివృద్ధి మరియు ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నార్కట్పల్లి ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి దయాకర్,అర్థం శ్రీనివాస్, బిళ్ళ కంటి శ్రీకాంత్, బందారు రమేష్, పబ్బతి ప్రసాద్, ఇడుకుల్లా సంపత్ అర్థం ఫణీంద్ర, బందారు హరి, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్నీ పరామర్శించిన ఎమ్మెల్సీ



**చిట్యాల, డిసెంబర్14, ప్రభాతవార్త** మున్సిపాలిటీ కి చెందిన పల్లపు రాజశేఖర్ శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి మరణించారు. రాజశేఖర్ మృతి పట్ల పిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ యం యల్ సి చెరుపల్లి సీతారాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రాజశేఖర్ మృతదేహం పై పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ పార్టీల నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, గుండెబోయిన సైదులు, వనమా వెంకటేశ్వర్లు, మారగోని ఆంజనేయులు, లడే రాములు, బొడ శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్.



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

పచ్చని మొక్కలు, పూల తోరణాలు, రంగుల ముగ్గులు, కొబ్బరి మట్టలతో, స్వాగత తోరణాల మధ్య ఓటర్లకు పూల మొక్కలతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హనుమంతరావు స్వాగతం పలికారు. ఓటు హక్కు వినియోగించుకున్న 102 సంవత్సరాల మణెమ్మ అనే వృద్ధురాలికి పూల మొక్కతో స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి మండలంలో పర్యావరణహిత, గ్రీన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రీన్ మోడల్, ఆదర్శ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు విశేష ఉత్సాహంతో పాల్గొన్నారన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బాగంగా రెండవ విడత జరుగుతున్న పోలింగ్ సరళని పోచంపల్లి మండలం లోని జలాల్పూర్ గ్రామంలో ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని, బీబీనగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని, భువనగిరి మండలం అనంతారం ఆదర్శన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఓటర్లు ఓటు వేసేందుకు చేసిన ఏర్పాట్లను, పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఉదయం 7 గంటల నుంచి ఓటర్లు ప్రశాంతంగా ఆహ్లాదకరమైన, పర్యావరణ హితమైన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారన్నారు. గ్రామాలలో ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని కలెక్టర్ వెల్లడించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ల సంఖ్య, పోలింగ్ శాతాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత లోనికి ఎవ్వరిని అనుమతించకుండా క్యూ లైన్ లో ఉన్న ఓటర్లకు మాత్రమే అవకాశం కల్పించమన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియను సంబంధిత అధికారులు జాగ్రత్తగా చేపట్టారు. పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు అవస్థకు గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల ముందు ఓట్లు లెక్కించే సమయంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హోరా హోరిగా సాగిన ప్రచారం

**యాదాద్రి జిల్లాలో 91.72 శాతం పోలింగ్**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 గ్రామపంచాయతీలు, 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం**

**542 సర్పంచ్ స్థానాలకు ,44 87 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్**

**స్వగ్రామాల్లో ఓటేసిన ప్రజా ప్రతినిధులుప్రశాంతంగా ముగిసిన రెండో విడత పోలింగ్**

**ఊపిరి పీల్చుకున్న ఎన్నికల అధికారులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

హోరాహోరీగా సాగిన రెండో విడత సాగిన పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపు పర్వానికి ఉత్కంఠకు తెరపడింది. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పోటెత్తడంతో పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. ఇది గత ఎన్నికలతో పోలిస్తే పెరుగుదలగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల ముందు నుంచే రాజకీయ సమీకరణలు స్పష్టంగా కనిపించాయి. 71గ్రామపంచాయతీలు, 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం కావడం స్థానిక రాజకీయాల్లో పార్టీ సమీకరణల ప్రభావాన్ని చూపిస్తోంది. మిగిలిన స్థానాల కోసం ఆదివారం 542 సర్పంచ్ స్థానాలు, 4,487 వార్డు స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుంచే మహిళలు, యువత, వృద్ధులు క్యూల్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం తరువాత పోలింగ్ ఊపందుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, స్థానిక నాయకత్వం అంశాలే ప్రధానంగా ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. పలుచోట్ల ప్రజా ప్రతినిధులు తమ స్వగ్రామాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు ఓటేసిన దృశ్యాలుస్థానికంగాచర్చనీయాంశమయ్యాయి. ఇది ఓటర్లలో పాల్గొనాలనే ఉత్సాహాన్ని మరింత పెంచినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షి ంచారు. ఎక్కడా పెద్దగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకపోవడంతో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. రాజకీయంగా చూస్తే, ఈ ఎన్నికలు పార్టీలకు మాత్రమే కాకుండా వ్యక్తిగత అభ్యర్థుల ప్రతిష్ఠకు కూడా పరీక్షగా మారాయి. ఒకే గ్రామంలో సర్పంచ్ ఒక పార్టీకి, ఉపసర్పంచ్ మరో పార్టీకి వచ్చే పరిస్థితులు ఏర్పడతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫలితాలు వెలువడిన తర్వాత గ్రామీణ రాజకీయాల్లో కొత్త సమీకరణలు స్పష్టమయ్యే అవకాశముంది. మొత్తంగా, అధిక పోలింగ్ శాతం ప్రజాస్వామ్యంపై గ్రామీణ ఓటర్ల విశ్వాసాన్ని చాటుతోంది. ఫలితాలపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, ఓటర్ల తీర్పు ఎటువైపు మొగ్గు చూపిందన్నది తేలాల్సి ఉంది.

**ఆదివారం జరిగిన పోలింగ్ వివరాలు ఇలా..**

ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 140 గ్రామపంచాయతీలకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది అందులో పోచంపల్లి మండలంలో 21గ్రామ పంచాయతీలకు , ముత్తా తొందర రెండు వార్డు స్థానాల గాను 26,921 మంది ఓటర్ల గాను 256 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే భువనగిరి మండలంలో 34 గ్రామపంచాయతీలో అందులో ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రం కాగా 33 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి అదే 294 స్థానాలకు కూడా ఆదివారం ఎన్నికలు జరిగాయి 38 30 ఆరు మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 35 65 7 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు అదే బీబీనగర్ మండలంలో 34 గ్రామ పంచాయతీల గాను మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 31 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి .అలాగే 284 వార్డు స్థానాలకు ఎన్నికల జరిగాయి. ఈ మండలంలో 4115 4 ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 37 605 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే రామన్నపేట మండలంలో 24 గ్రామ పంచాయతీల గాను అందులో ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా 23 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. 232 వార్డు స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి .ఈ మండలంలో 43904 మంది ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 39769 మంది ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకున్నారు .అదే వలిగొండ మండలంలో 37 గ్రామ పంచాయతీలకు గాను 37 గ్రామ పంచాయతీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా వాటి పరిధిలోని 330 వార్డులకు ఎన్నికలు జరిగాయి. 52431 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 47840 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఐదు మండలాల్లో రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 613 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయితే అందులో 71 గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన542గ్రామపంచాయతీలకు ఆదివారం ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి జిల్లాలో 5378 వార్డు స్థానాలు ఉండగా అందులో 891 వార్డు స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. ఆదివారం 4487 వార్డు స్థానాలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఇది ఇలా ఉంటే నల్గొండ జిల్లాలో రెండో విడత 282 గ్రామపంచాయతీలకు నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో 38 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి .2418 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా అందులో 554 వార్డులు ఏకేగ్రహం కాగా ఆదివారం 1864 వార్డులకు ఎన్నికలు జరిగాయి .అదే సూర్యాపేట జిల్లాలో 181గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదలయితే అందులో 23 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి .మిగిలిన 158 గ్రామ పంచాయతీలకు ఆదివారం పోలింగ్ జరిగింది .1332 వార్డు స్థానాలకు 166 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి మిగిలిన 14 62 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్ జరిగింది .యాదాద్రి భువనగిరి జిల్లాలో 150 గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ విడుదల చేస్తేఅందులో10గ్రామపంచాయతీలు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 14గ్రామపంచాయతీలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి .అదే 1628 వార్డు స్థానాలకు నోటిఫికేషన్ విడుదలయితే అందులో ఇప్పటికే 171 వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా 1161 వార్డు స్థానాలకు ఆదివారం పోలింగ్ జరిగింది.




## తాజ్ పూర్ సర్పంచ్ గా ర్యాకల సంతోష శ్రీనివాస్ ఘనవిజయం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ అభ్యర్థి ర్యాఖల సంతోష శ్రీనివాస్ సమీప అభ్యర్థి ఒరుగంటి ఆంజనేయులుపై 651 ఓట్ల మెజార్టీతో గణ విజయం సాధించారు. మొత్తం1069 ఓట్లు పోలు కాగా 854 ఓట్లు సాధించి చరిత్రలో కని విని ఎరగని విజయం సాధించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష ్యంగా పనిచేసినందుకు తగిన గుర్తింపు ఇచ్చిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వలిగొండ మండలంలో గెలుపొందిన సర్పంచులు

**వలిగొండ డిసెంబర్ 14 ప్రభాతవార్త**

:వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలకు గాను ఆదివారం జరిగిన రెండవ విడత ఎన్నికల్లో రాత్రి వరకు జరిగిన ఓట్ల లెక్కింపులో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు 1). అక్కంపల్లి దేసిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ( కాంగ్రెస్)2). నరసయ్య గూడెం పసల జ్యోతి విజయానంద్ ( కాంగ్రెస్)3). చిత్తాపురం వల్లమాల మానస రాములు( కాంగ్రెస్)4). ముద్దాపురం సామ రాంరెడ్డి ( కాంగ్రెస్)5). పహిల్వాన్ పురం బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి( కాంగ్రెస్)6). కంచనపల్లి రేసు బుచ్చిరెడ్డి ( కాంగ్రెస్)7). గోకార నూతి ఇందిర రమేష్ ( కాంగ్రెస్)8). వేములకొండ ఏర్పుల వెంకటేశం ( కాంగ్రెస్)9). మాందాపురం దంతూరి యాదమ్మ అంజయ్య( కాంగ్రెస్)10). టేకుల సోమారం పడమటి మమత నరేందర్ రెడ్డి ( బి ఆర్ఎస్)11). రెడ్ల రేపాక దేశ బోయిన బాలస్వామి యాదవ్ ( కాంగ్రెస్)12). గోల్లపల్లి చిన్నంశెట్టి రాణి మధు( కాంగ్రెస్)13). వెంకటాపురం కర్నా కంటి కమలమ్మ యాదయ్య యాదవ్( బిఆర్ఎస్ )14). నా తాళ్ల గూడెం మోటే జంగమ్మ లింగస్వామి ( బిఆర్ఎస్)15). లింగరాజు పల్లి !! బొడిగె లింగస్వామి ( బిఆర్ఎస్)16). నాగారం ఎండి సాలేహ సలీం ( బిఆర్ఎస్ )17). గుర్నాథ్ పల్లి ఆవుల నరసింహ( బిఆర్ఎస్)18). జాలు కాలువ మద్దెల మంజుల సందీప్ ( బిఆర్ఎస్)19). కెర్చి పల్లి మద్దెల మంజుల నాగరాజు( బిఆర్ ఎస్ )20). లోతుకుంట గందు రాములు( బిఆర్ఎస్)21). వర్కట్పల్లి సోలిపురం రమణమ్మ జనార్ధన్ రెడ్డి ( బి ఆర్ఎస్ )22). నర్సాపురం కావట్టి ఉప్పలయ్య ( బిఆర్ఎస్)23). సంగం తాడూరి లలిత లింగస్వామి ( బి ఆర్ఎస్)24). జంగారెడ్డిపల్లి కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి ( ఇండిపెండెంట్)25). సుంకిశాల పైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి (దిశిలీ)26). దుప్పల్లి ఎండి జావిద్ ( ఇండిపెండెంట్). 11 గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. 11 11 గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. రెండు గ్రామాలలో ఇండిపెండెంట్ అభ్యర్థులు, గెలుపొందారు. సుంకి శాల లో సిపిఎం అభ్యర్థి గెలుపొందారు. ఓర ఒరిగా జరిగిన పోటీలో కాంగ్రెస్ టీ ఓర ఒరిగా జరిగిన పోటీలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు నువ్వు నేను అన్న రీతిలో ఇరుపాటీలు చెరి సగం 11 స్థానాలు గెలుచుకొన్నాయి. గ్రామాలలో ఇండిపెండెంట్ లు గెలుపొందారు. ఇంకా 11 గ్రామాల ఫలితాలు తెలియాల్సి ఉంది.

## రికార్డు స్థాయిలో సర్పంచ్ గా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

**. మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

స్థానిక సంస్థ ల ఎన్నికలో భాగంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రశాంతంగా ముగిసాయి. సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ ప్రతిపక్షం అయిన బీ ఆర్ ఎస్ వామపక్ష పార్టీ ల నడుమ తీవ్ర మైన పోటీ ఉన్నప్పటికీ మిర్యాలగూడ మండలం లోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు రికార్డు స్థాయిలో సర్పంచ్ అభ్యర్థులు గా భారీ మెజారిటీ తో గెలుపొందారు. మిర్యాలగూడ మండలం లోని యాదగిరి పెల్లి సీపీఎం సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోనే అత్యధికముగా 931 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదేవిదంగా తుంగపాడు గ్రామ పంచాయతీకి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బెందుర్తి వెంకట్ రెడ్డి 751 ఓట్ల భారీ ఆధిక్యం సాధించారు. మండలం లోని కాంగ్రెస్ బలపరిచిన రాయినిపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి చిలకల మురళీ యాదవ్ 406 ఓట్ల భారీ మెజారిటీ సాధించి విజయకేతనం సాధించారు. సర్పంచ్ పదవులకు ఎన్నికైన ముగ్గురు సైతం అధికార కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు కావడం గమనార్హం. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులు గ్రామంలో భారీ విజయోత్సవ ర్యాలీ లు జరిపి గ్రామాల అభివృద్ధికి పాటుపడుతాం అని అన్నారు.










## మిర్యాలగూడ మండలంలో గెలిచిన సర్పంచ్ లు.

**మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త**









మిర్యాలగూడ మండలంలో మొత్తం 46 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో అధికార కాంగ్రెస్ మద్దతు దారులు..... గెలవగా, బీ ఆర్ ఎస్ మద్దతు దారులు.... గెలిచారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు తుంగపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ బలపర్చిన బెందుర్తి వెంకట్ రెడ్డి 750 ఓట్ల భారీ మెజారిటీ తో గెలిచారు. తుంగపాడు బెందుర్తి వెంకట్ రెడ్డి, కాల్వపల్లి జక్కల రమణమ్మ యల్లయ్య (ఇండిపెండెంట్), అన్నారంసారెడ్డి అరుణ శ్రీనివాస్ రెడ్డి ( ఏకగ్రీవం), శ్రీనివాస్ నగర్వాసంశెట్టి మంగ గోవిందు, రుద్రారంషేక్ బాను (కాంగ్రెస్ ), ములకలకాల్వకొండా శ్వేత జోష్ గౌడ్ (కాంగ్రెస్ ), భగ్యగోప సముద్రం తండాముడావత్ సరస్వతి రవి నాయక్ (సీపీఐఎం), కుంటకింది తండా రూపావత్ రాజు (స్వతంత్ర), బాదలాపురం అవిరెండ్ల అలివేలు (బీ ఆర్ ఎస్ ), రాయినిపాలెం చిలుక మురళీ యాదవ్ (కాంగ్రెస్ ), జాలుబాయ్ తండా భూక్యా రమేష్ (స్వతంత్ర), టీక్యా తండా దీరావత్ ఛాలి (స్వతంత్ర), భల్లు నాయక్ తండాధనవత్ కమిలి (కాంగ్రెస్), అవంతి పురంసుజాత సురేష్ (కాంగ్రెస్ ) జేత్యా తండా పాశం హైమావతి నర్సింహా రెడ్డి (బీ ఆర్ ఎస్), దొండవారి గూడెంయలకాని రమణ (బీ ఆర్ ఎస్), సుబ్బారెడ్డి గూడెం కందుల సైదులు (బీ ఆర్ ఎస్ ), దుబ్బతండామాలోతు ఇందిర గిరిబాబు (కాంగ్రెస్), ఐలాపురంబాణావత్ సూర్య (కాంగ్రెస్ ), జటావత్ తండాతులసి రాం (కాంగ్రెస్ ) లావుడి తండా లావుడి శ్రీ హరి (కాంగ్రెస్ ), చింతపల్లి బానావత్ నాగలక్ష్మి ్మ (కాంగ్రెస్ ), వాటర్ ట్యాంక్ తండా ధనావత్ సునీత (బీ ఆర్ ఎస్ ), తడకమల్లమేక సైదులు (కాంగ్రెస్), తక్కెళ్లపాడ్ చిటికెల సుజాత (కాంగ్రెస్ ), గోగువారిగూడెం కొండా అరుణ (బీ ఆర్ ఎస్ ) జంకు తండాధనావత్ పోలీ( బీ ఆర్ ఎస్ ), గూడూరు బొగ్గారపు కృష్ణయ్య (సిపిఐఎం), ఊట్లపల్లిచంద్ర శేఖర్ రావ్ (బీ ఆర్ ఎస్), యాదగిరి పల్లిజొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్ ), తక్కెల్లపాడ్ తండా భూక్యా కిషన్ (బీ ఆర్ ఎస్ ), కాల్వపల్లితండా ధీరావత్ అంజలీ లింగా నాయక్ (కాంగ్రెస్), సామ్య తండా సురేష్ నాయక్ (స్వతంత్ర ), చిల్లా పురం మచ్చ మధు(కాంగ్రెస్), హట్యతండలావుడి ప్రియాంక (కాంగ్రెస్), కొత్త పేట లావురి నీలమ్మ (కాంగ్రెస్), ధీరావత్ తండాధరావత్ కైక (కాంగ్రెస్), బొట్య నాయక్ తండాబాణావత్ సాగర్ (బీ ఆర్ ఎస్ ), సీత్యా తండా డి. రవి (కాంగ్రెస్), ఆలగడప ఇంద్రపల్లి కుమారి (కాంగ్రెస్ ), జప్తి వీరప్ప గూడెం అందుగుల వెంకటయ్య (కాంగ్రెస్), కురియా తండాధనావత్ లక్షి ్మ బలరాం నాయక్(కాంగ్రెస్), కిష్టాపురంఅజ్మీరా బాషా నాయక్ (కాంగ్రెస్), లక్షి ్మపురంఆవుల మట్టా రెడ్డి (బీ ఆర్ ఎస్), కొత్తగూడెం పి సి కే ప్రసాద్(బీ ఆర్ ఎస్), వెంకటాద్రిపాలెం జీడికంటి ఉమ (కాంగ్రెస్) లు విజేత లుగా నిలిచారు.

## అధిక స్థానాలలో కాంగ్రెస్ గెలుపు

**మాడుగులపల్లి, డిసెంబర్ 14ప్రభాత వార్త.**



కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పూసల పాడు సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి సైదిరెడ్డి,భీమన పల్లి నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి జలంధర్, పాముల పాడునుంచి, కునుకుంట్ల అంజయ్య, కల్వాలపాలెం నుంచి చిట్యాల సునీత, ఇసుకబాయి గూడెం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, నారాయణ పురం కాంగ్రెస్ అభ్యర్థి,, మాచన పల్లి కాంగ్రెస్ అభ్యర్థి కుక్కడం, కేశవ పురం, గోపాల పురం గండ్ర వాని గూడెం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందినట్లు, గెలుపొందిన అభ్యర్థులకు మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు

**జిల్లాలో రెండో విడత పోలింగ్ 84.41శాతం**

**మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్గ్రామ**



పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రెండో విడత ఎన్నికల పోలింగ్ 84.41శాతం నమోదు అయింది. బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, 88,553 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మంది ఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.77 శాతం నమోదు అయింది.తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది.గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో మొత్తం 195 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం ఉపసర్పంచ్ లను ఎన్నుకున్నారు. రెండవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు పక డ్బందిగా చర్యలు తీసుకున్నారు.

## వరద బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే నాయిని

**సుమారు 2000 కుటుంబాలకు రేషన్ సరుకుల పంపిణ**

**అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో తీవ్రంగా దెబ్బతిన్న వరద బాధిత కుటుంబాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రేషన్ సరుకులు పంపిణీ చేశారు. వరదల వల్ల ఇళ్లు, జీవనోపాధి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2000 కుటుంబాలకు అవసరమైన రేషన్ సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 11వ డివిజన్లో జరిగిన పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వరదల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిన సుమారు 500 కుటుంబాలకు రేషన్ సరుకులు స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వం మరియు తమ వంతు సహాయం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. వరదల నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు సహాయ చర్యలు చేపట్టినప్పటికీ, అది సరిపోదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా నెస్ స్టిల్ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపి, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు.నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి , నెస్ స్టిల్ సంస్థ ప్రతినిధులు బోస్కో,ఇన్నారెడ్డి , స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్షి ్మ సురేందర్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, నాయకులు కమల్, సమద్, ఝాన్సీ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ సిద్ధంగాగంగా భవాని సంప్రోక్షణ మహోత్సవం

**నేరేడుచర్ల డిసెంబరు14 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని శ్రీ గంగాభవాని అమ్మవారి సంప్రోక్షణ మహోత్సవాన్ని ఆదివారం సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతోఘనంగా నిర్వహించారు, ఆలయ ధర్మకర్త కంభం సీతారాంరెడ్డి ఆలయాన్ని సుమారు 13 లక్షల వ్యయంతో పునర్నిర్మాణం చేపట్టగా లింగాల వేదపండితులు బ్రహ్మర్షి ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో తోరణ సేవ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన, రక్షాబంధన, మండపావాహన, అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, మహానివేదన, మహా పూర్ణాహుతి ప్రసాద వితరణ ను వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. విశేష పూజా కార్యక్రమాలతో ఆలయ పరిసర ప్రాంతం మొత్తం భక్తుల సందడి నెలకొంది ఈ కార్యక్రమంలో కసిరెడ్డి మాధవరెడ్డి, ఆటో నాగయ్య, కసిరెడ్డి రాంరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, యారవ సురేష్, మల్లారెడ్డి, బెల్లంకొండ



శ్యాంసుందర్రెడ్డి, కొణతం సత్యనారాయణ రెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, భగవంతరెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, డాక్టర్ ఉపేందర్, బూజునూరి సైదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రామయ్య, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు రాసంశెట్టి రాంబాబు కిషోర్ కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ శ్రీరాములు నరసింహ చారి జానయ్యతదితరులు పాల్గొన్నారు

## మేళ్ళచెరువును అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా

**మేళ్ళచెరువు డిసెంబర్14 ప్రభాతవా ర్త**

మండల కేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం హోరాహోరీగా జరుగుతున్న ఎన్నికల ప్రచారకార్యక్రమాలలో సర్పంచ్ అభ్యర్థి శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి మాట్లాడుతూ మేళ్ళచెరువును అన్ని విధాలుగా అభివృద్ధిచేస్తానని ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలన్నీ గ్రామప్రజలందరికి అందేవిధముగా ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటానని, విద్యావైద్య రంగాలకు, పురవీధులకు సిమెంట్రోడ్లు, మురికికాలువల నిర్మాణములు, వీధిలైట్లు, త్రాగునీటి సరఫరా, మొక్కల పెంపకం, వ్యవసాయ అభివృద్ధి, గ్రామాభివృద్ధి, కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని ప్రతిఇంట్లో హామీ ఇస్తూ ప్రచారము నిర్వహిస్తున్నారు. భారీ మేజార్టీతో తనను గెలిపించాలని ఇంటింటాకోరుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమాలలో వార్డుల అభ్యర్థులు, బంధుమిత్రులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు వేయాలంటే గుర్తింపుకార్డు తప్పనిసరి

**హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 14 , ప్రభాతవార్త :**

సాధారణ సర్పంచ్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఓటరు గుర్తింపు కార్డు లేనివారు పోలింగ్ చీటి తో పాటు ప్రత్యామ్నాయంగా ఆధార్కార్డు , పాస్ పోర్టు , డ్రైవింగ్ లైసెన్సు , ప్రభుత్వ రంగ బ్యాంకుల ఫోటో తో కూడిన పాసుబుక్ , పాన్ కార్డు,ఉపాది హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన ఆరోగ్య బీమా పథకం స్మార్ట్ కార్డు , ఫోటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, వికలాంగ ధృవపత్రం,గన్ లైసెన్స్ ,పట్టాదారు పాసు పుస్తకం ,పెన్షన్ డాక్యుమెంట్ లాంటి గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపిస్తే సరిపోతుందని ఆ ప్రకటనలో తెలిపారు .

## ఆర్టిసి బస్సుకింద పడి వ్యక్తి మృతి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

ఆర్టిసి బస్సుక్రింద పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన స్థానిక బస్టాండ్ ఇన్గేట్ ప్రాంగణంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బస్టాండ్ ఇన్గేట్ ప్రాంగణంలో తెల్లవారుజామున పోలీస్లు మృతదేహాన్ని గుర్తించారు.కాగా ఇన్గేట్ వద్ద క్రెటింగ్ లేకపోవంతో ప్రమాదవశాత్తు గుర్తు తెలియనిబస్సు ఢీ కొని ఉంటుందని తెలుస్తుంది. పోలీస్లు సంఘటనా స్థలానికిచేరుకోగా వారి సహకారంతో తగరం రాంబాబు యువసైన్యం ఆధ్వర్యంలో సంతోష్,అంబులెన్స్ బాజీలు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కాగా మరణించిన వ్యక్తి నడిది వెంకన్న కాగా వేదాంతపురంలో ఓటు వేసేందుకు మందలపల్లి నుండి వస్తున్నట్లు తెలుస్తుంది. పోలీస్లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మందలపల్లి సర్పంచ్ పీఠం కాంగ్రెస్ కైవసం
## గుజ్జుల శ్రీనివాసరావు ఘనవిజయం

**దమ్మపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గుజ్జుల శ్రీనివాసరావు ఘన విజయం సాధించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సంపాదించి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం విశేషం. గెలుపు అనంతరం గుజ్జుల శ్రీనివాసరావుమాట్లాడుతూ మందలపల్లి గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడుపుతానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని, త్రాగునీరు, పారిశుద్ధం, రహదారులు, వీధి దీపాలు వంటి అవసరమైనసదుపాయాలను మరింత మెరుగు పరుస్తానని తెలిపారు. ప్రతి కుటుంబానికిఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని ప్రకటించారు. ముఖ్యంగాకాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో కాంగ్రెస్ దే హవా......

**కోదాడ, డిసెంబర్ 14,ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల రెండవ విడత ఎన్నికలలో భాగంగా కోదాడ మండల పరిధిలోని 14 గ్రామపంచాయతీలలో ఆదివారం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హవా కొనసాగింది. మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉండగా కూచిపూడి, చిమ్మిరియాల గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, 14 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించబడ్డాయి. మండల పరిధిలోని అడ్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి గువ్వల శిరీష 57 ఓట్ల మెజారిటీతో, తొగర్రాయి సర్పంచిగా లిక్కి గురవమ్మ కాంగ్రెస్ 167 ఓట్ల మెజారిటీతో, రామలక్ష్మీపురం సర్పంచ్ గా కాంగ్రెస్ బ లపరిచిన గంగిరెడ్డి తులసమ్మ 164 ఓట్ల మెజారిటీతో, బికె తండా సర్పంచ్ గా బానోతు ఝాన్సీ 35 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అల్వాలపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా సిపిఐ కి చెందిన పోతురాజు సత్యనారాయణ 246 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. అదేవిధంగా ద్వారకుంట సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పాలకి సురేష్ 36 ఓట్లతో, మంగళ్ తండా గ్రామ సర్పంచ్ గా ధరావత్ బాబ్జి 214 ఓట్ల మెజారిటీతో, నల్లబండగూడెం గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అలసకాని భవాని శరభయ్య 600 ఓట్ల మెజారిటీతో, రెడ్ల కుంట గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోలంపల్లి కుటుంబరావు 190 ఓట్ల మెజారిటీతో, కూచిపూడి తండా సర్పంచ్గా కాంగ్రెస్ బలపరిచిన హాజీ నాయక్ 75 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

## కాటేపల్లి బిజెపి సర్పంచ్ అభ్యర్థి నీ గెలిపించండి



**మోటకొండూర్ , డిసెంబర్ 14, ప్రభాతవార్త;**

డబ్బు మద్యం చూసి ఓటు వేస్తే గ్రామం అభివృద్ధి జరగదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి బూరెడ్డి రేణుక జనమేజయ రెడ్డి కి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో పార్టీలు ,కులాలు,మతాలు కాకుండా సేవ చేసే , అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని అన్నారు. అధికార పార్టీ వారికే ఓటు వేస్తే అభివృద్ధి అవుతుంది అని కొందరు ప్రచారాలు చేస్తున్నారు అవన్నీ తప్పుడు ప్రచారాలు అని అన్నారు.గ్రామ పంచాయితీలు కేంద్రం నేరుగా నిధులు వేస్తుందని తెలిపారు. కాటేపల్లిలో బీజేపీ బలపరచిన అభ్యర్థి భూరెడ్డి రేణుకా జనమేజయ రెడ్డి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యెల్లంల శ్రీధర్ రెడ్డి,జిల్లా నాయకులు జొరుక ఏల్లేష్, దాసం నాగరాజు,పవన్, సతీష్,గణేష్, నవీన్,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్వైర్లు తగిలి ఐదు గేదెలు మృతి

**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

విద్యుత్ వైర్లు తగిలి ఐదు పాడి గేదెలు మృత్యువాతకు గురైన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ సమీపంలో విద్యుత్ హైటెన్షన్ వైర్లు తెగి పడగా గ్రామానికి చెందిన బేతి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన ఐదు గేదెలు అటుగా మేతకు వెళ్ళగా ఆ వైర్లు కాలికి తగలడంతో అవి అక్కడికక్కడే మరణించాయి. దీంతో పశుయజమాని తనను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.




## ఓటు వినియోగానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

**నేరేడుచర్లడిసెంబర్ 14 ప్రభాతవా ర్త**

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి, నిబంధనలప్రకారము గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతిఒక్క ఓటరు పోలింగ్ కేంద్రానికి గుర్తింపుకార్డు తొ వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని నేరేడుచర్ల తహసిల్దార్ సురగిసైదులు ఆదివారంసూచించారు,ఎన్నికలసంఘం సూచించిన ప్రకారము 18రకాల గుర్తింపుకార్డులలో ఏదైన ఒకదానిని చూపించి ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, పి. హెచ్.సి. గుర్తింపుకార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వముఇచ్చేహెల్త్ కార్డు, ఉపాధి హామీ పథకం కూలీలకు ఇచ్చే జాబ్ కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు ఉద్యోగులకు జారీచేసిన గుర్తింపు కార్డులు, ఫోటో కూడిన పట్టాదారుపాసుపుస్తకము, బ్యాంకులు, కోఆపరేటివ్సంస్థలు, ఉద్యోగులకు ఇచ్చే గుర్తింపుకార్డులు, కార్మికశాఖజారీచేసిన ఫోటోకూడిన ఆరోగ్యభీమాకార్డు, మాజీ సైనికులు, వితంతువులు, వృద్దాప్య, వికలాంగుల పెన్షన్ పుస్తకములు, పెన్షన్ పత్రములు, ఫోటోతోకూడిన రేషన్ కార్డు, పోటోతోకూడిన కులదృవీకరణపత్రము, దివ్యాంగుల దృవపత్రాలలో అందుబాటులో ఉన్న ఏదైనా ఒక ధ్రువపత్రాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకొని వచ్చి ఓటు హక్కు నియమించుకోవాలని కోరారు

## అనాధ ఆశ్రమంలో అన్నదానం



**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 14, ప్రభాతవా ర్త**

హుజూర్ నగర్ పట్టణంలోని జిప్సీ అనాధ ఆశ్రమంలో దివంగ త కానిస్టేబుల్ గంధం రవి కుమా ర్ పుట్టినరోజు పురస్కరించుకొ ని అతని మాతృమూర్తి గంధం వెంకటమ్మ ఆదివారం అనాధ చిన్నారులకు ఒక పూట అన్న దాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గంధం వెంకట మ్మ మాట్లాడుతూ పేద అనాధ విద్యార్థులకు అన్న దానం చేయడం ఎంతో ఆనందం గా ఉందని ప్రతి ఒక్కరూ ఇలాంటి చిన్నారులకు సహాయం చేసేందుకు అందరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్ర మం లో సామాజిక కార్యకర్త ఆకుల రాము, అర్చకులు ద్రోణ శ్రీనివాస శాస్త్రి, ఆశ్రమ నిర్వాహ కులు ధన్పాల్ చిన్ని, చిన్నారులు పాల్గొన్నారు

## ఘనంగా గోమాతకు పూజలు

**మేళ్ళచెరువుడిసెంబర్14 ప్రభాతవా ర్త**



స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయములో శ్రీనగర్ కాలనీలోగల శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణవేంకటేశ్వరస్వామి, ప్రియానగర్లో గల శ్రీకోదండరామస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా గోమాతకు విశేషపూజలు, శ్రీసూర్యదేవునికి అష్టోత్తర శతనమార్చనలు, అభిషేకములు, సూర్యనమస్కారములు, హారతులు, విశేషఅర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, శ్రీరామ్ చంద్రమూర్తి, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్కుమారా చార్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు శిక్షణ, వార్డు సభ్యులుగా అనుభవాలే గెలుపుకు బాటలు

**సొంత కృషి, భర్త సేవా కార్యక్రమాలతో సర్పంచిగా రూప బాల నర్సయ్య**



రాజాపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త : రాజాపేట మండలం చల్లూరు గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో భీమ గాని రూప బాల నరసయ్య అద్భుత విజయం సాధించారు. ఎన్నికల నోటిఫికేషన్ పడినప్పటినుండి బాల్ నరసయ్య పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాడు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూర్తి ప్రోత్సాహం దక్కడంతో గెలుపు సుగమమైంది. సర్పంచిగా గెలిచిన రూప గత ఎనిమిది సంవత్సరాల నుండి చల్లూరు గ్రామంలోని మహిళలకు యువతులకు కుట్టు శిక్షణ ఉచితంగా నిర్వహించి, వారికి మానసిక ధైర్యాన్ని నింపడంతో పాటు స్వయంకృషితో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడడంతో రూప గెలుపులో వారు భాగస్వాములయ్యారు. గతంలో వార్డు సభ్యులుగా ఎన్నికై వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించడంలో భీమ గాని రూప చేసిన కృషి శ్రమ ప్రస్తుతం అక్కరకు వచ్చాయి. సీసీ రోడ్ల ఏర్పాటు మురికి కాలువల నిర్మాణం వీధి దీపాలు మంచినీటి సదుపాయం ఇతర వార్డులోని సమస్యల పరిష్కారం కోసం రూప చూపిన చొరవ మిగతా వార్డులలోని ప్రజలు అభినందించేలా ఓటు వేసేలా దోహదపడ్డాయి. భర్త బాల నరసయ్య గ్రామంలోని ప్రజలకు సేవ గ్రామ అభివృద్ధి కోసం కొన్ని సంవత్సరాలుగా చేపట్టిన కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చేసిన శ్రమ గెలిచేందుకు అక్కరకు వచ్చాయి. బీసీ మహిళ రిజర్వేషన్ ఉన్న చల్లూరు గ్రామ సర్పంచ్ పదవి కోసం ముగ్గురు పోటీ చేయగా భీమ గాని రూపకు 1035 ఓట్లు రాగా, మాటూరి అన్నపూర్ణకు 740 ఓట్లు వచ్చాయి, సామల నవ్యశ్రీ కి రెండు ఓట్లు వచ్చాయి. 295 ఓట్ల మెజార్టీతో భీమ గాని రూప బాల నరసయ్య గౌడ్ గెలుపొందడంతో మండలంలో అందరి దృష్టి ఉన్న చల్లూరు గ్రామపంచాయతీ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపొందడంతో సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచి రూప మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గ్రామంలోని సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు చెప్పారు ప్రభుత్వ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని అన్నారు.




## ఉప సర్పంచ్ కి ఘన సన్మానం



ఆలేరు, డిసెంబర్ 14,ప్రభాతవార్త

ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన దంతూరి స్వామి ఉప సర్పంచి అయినా సందర్భంగా మిత్రులు గ్రామ ప్రజలు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ నిరంతరం కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చందు, పేరపు స్వామి, కోరుటూరి ఉపేందర్ పల్లె బాలరాజు సిద్దులు రవి మహేందర్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ.




రాజాపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. సన్నిధానం అయ్యప్ప స్వాములు మంచాల భద్రయ్య సందుల భాస్కర్ గౌడ్, నంగునూరు రాజు, బెజగం శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సిద్దిపేట నుండి 25 మంది మాలాధారణ స్వాములు మండలంలోని ఇతర ప్రాంతాల నుండి అనేకమంది స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెండెం శ్రీనివాస్ గురు స్వామి, సంగం మల్లేశం లు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మొదటగా గణపతి, షణ్ముఖ స్వామి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయ్యప్ప స్వామివారికి అభిషేకం, అలంకరణ, 18 మెట్లకు ప్రత్యేక పూజలు, శరణు ఘోషతో దీపాలు వెలిగించి పూజా కార్యక్రమాలను శ్రద్ధతో చేపట్టారు. అయ్యప్ప స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు, కళాశాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టగా పాల్గొన్న భక్తజనులు స్వామివారిని నామస్మరణ చేస్తూ పాల్గొన్నారు. తుర్కపల్లి పెండెం శ్రీనివాస్ భజన బృందం ప్రత్యేకంగా పాటలు పాడారు. అనంతరం సామూహిక అన్న ప్రసాద వితరణ భిక్షా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం



రాజాపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త,:

గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన రాజపేట బెస్తవాడలో పూస సురేష్ కుటుంబానికి ఫౌండేషన్ అధినేత గౌటె లక్ష్మణ్ 50 కిలోల బియ్యం ఆదివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సున్నం బట్టి రాజు, బీడీల బాల నరసయ్య, తత్తరి బాల్ నర్సు, గౌటే దశరథ, గౌటె ప్రశాంత్, వరిమడ్ల కనకయ్య, గౌటె అరుణ్, గౌటె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘనంగా సన్మానం

ఆలేరు, డిసెంబర్ 14 (ప్రభాతవార్త):



ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన నూతన సర్పంచ్‌గా ఎన్నికైన పసుల సతీష్ రెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆలేరు మున్సిపల్ 6వ వార్డు మాజీ కురుమ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కుళ్ల సిద్దులు విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం తన నివాసంలో పసుల సతీష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుళ్ల సిద్దులు మాట్లాడుతూ మంతపురి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ పసుల సతీష్ రెడ్డి నాయకత్వంలో మరింత ముందడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలన అందించాలని సూచించారు

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ.

**స్వామి వారి ఆదాయం రూ.52,72,699.00**



యాదగిరిగుట్ట,డిసెంబర్ 14,ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో భక్తుల సందడి నెలకొంది.రెండు రోజులు సెలవులు ఉండడంతో ఆదివారం కూడా భక్తుల రాకతో యాదగిరి క్షేత్రం కనులపండుగగా వేడజిల్లింది.రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు నిండి పోయాయి.



కొండకింద లక్ష్మీ పుష్కరిణి, అన్నదాన సత్రం, కళ్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, కొండపైన బస్ స్టేషన్, ప్రసాద క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. భక్తుల సందడితో స్వామివారి ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం, ధర్మదర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. నిత్య కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నిత్య ఆదాయంలో భాగంగా 52లక్షల 72వేల 699రూపాయలు వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

## కొండాపూర్ లో ఘనంగా నగర సంకీర్తన

తుర్కపల్లి ,డిసెంబర్ 14 ప్రభాతవార్త




తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఆదివారం భక్త మండలి గోధుమగుంట పోచయ్య ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామంలో భక్త బృందం హరే రామ నామ సంకీర్తనతో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి గ్రామంలోని పురవీధులన్నీ తిరిగారు .ఈ కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ను కలిసిన తుర్కపల్లి నూతన సర్పంచ్



తుర్కపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ సోమొల్ల వెంకటేశం ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నూతన సర్పంచ్ ప్రభుత్వ విప్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ వార్డు సభ్యులు, కవిత రాజమల్లు, అరవింద్, నాజీర్, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ ర్యాలీలో పాల్గొన్న తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ

**జాజురెడ్డిగూడెం డిసెంబర్ 14 (ప్రభాత వార్త)**

ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ చోరి' ర్యాలీలో జాజిరెడ్డిగూడెం మండలం అడివెంలగ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా రేఖ బోయలపల్లి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజల ఆయుధమని, దానిపై ఎలాంటి కుట్రలు సాగినా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరచేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో దేశవ్యాప్తంగా



పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## పరీక్షా సామాగ్రి పంపిణీ

**తుంగతుర్తి. డిసెంబర్ 14. ప్రభాతవార్త.**



మండల పరిధిలోని వెలుగు పల్లి లో కీర్తిశేషులు శ్రీ గుడిపాటి పకీరు 7వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా దీదిదితీ డైరెక్టర్, తుంగతుర్తి శితిదిళీ చైర్మన్ శ్రీ గుడిపాటి సైదులు సొంత గ్రామం వెలుగుపల్లి శ్ర్టీబీళీ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలకు కావలసిన పరీక్ష ఫ్యాడులు కంపాక్స్ బాక్సులు పెన్నులు పెన్సిల్లు మొత్తం 3500/ రూపాయల విలువ గలిగిన సామాగ్రిని. ఆదివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు గొడుగు అబ్బయ్య , పకీరు మనవడు ధర్మారపు సాయి తేజ పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు వీరే

**..మోతె.. డిసెంబరు14 ప్రభాత వార్త**

మోతె మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆదివారం భారీగా పోలింగ్ నమోదయింది. మండలంలో 29 గ్రామ పంచాయతీలకు గాను 7 ఏకగ్రీవం కాగా, మిగిలిన 22 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరిగింది. 213 పోలింగ్ కేంద్రాలలో 31907 ఓటర్ల గాను 27726 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 86.9 శాతం నమోదయింది...బారులు తీరిన ఓటర్లుగ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రారంభం కాగా ఓటు హక్కును వినియోగించు కోవడానికి అభ్యర్థులు వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మండలంలో అత్యధికంగా కూడలి గ్రామపంచాయతీలో 93.7 శాతం నమోదయింది. అత్యల్పంగా బురకచర్ల గ్రామపంచాయతీలో 79.7 గా నమోదయింది. భారీ బందోబస్తుమండలంలోని గ్రామాలలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం నుండే పోలింగ్ కేంద్రాలలో ఎస్పీ నరసింహా ఐపీఎస్ ఆధ్వర్యంలో పర్యవేక్షి ంచారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేశారు.





















## తిమ్మాపురంలో శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో మహా సౌర హోమం

**జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 14 (ప్రభాత వార్త)**



ఓం నమో భగవతే సూర్యాయ నమః మంత్రోచ్చారణల మధ్య అఖండ జ్యోతి స్వరూపుడైన శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారికి మహా సౌర హోమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు రజిత జనార్దన్, గణపురం నరేష్, ఇంద్రారెడ్డి, యాదగిరి లక్ష్మయ్య పాల్గొన్నారు. అర్చకులు భీం పాండే, అంకిత్ పాండే పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి మాలధారులు, ఆంజనేయ స్వామి మాలధారులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.

## అర్వపల్లి గ్రామంలో కోతులు-కుక్కల బెడద

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 14 (ప్రభాత వార్త)**

అర్వపల్లి గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా మారి ప్రజలను వణికిస్తోంది. ఒకవైపు కోతుల కాట్లు, మరోవైపు వీధి కుక్కల దాడులతో గ్రామ ప్రజలు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత నెల రోజుల వ్యవధిలోనే కోతులు సుమారు 20 మందిని కరిచిన ఘటనలు నమోదయ్యాయి. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలంటే భయంతో వెనుకడుగు వేస్తున్న పరిస్థితి నెలకొంది. కాసర్లపహాడ్-దేవాలయం రోడ్డు వైపు కోతుల గుంపులు ప్రజలపై దాడులు చేస్తుండగా, చౌరస్తాలోని ప్రయాణికులు, వ్యాపారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. అదే సమయంలో గ్రామంలో వీధి కుక్కల బెడద కూడా పెరగడంతో కుక్క కాట్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. కోతులు, కుక్కల బెడదను వెంటనే నివారించేందుకు అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అర్వపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# బొల్లంపల్లిలో వికసించిన కమలం పువ్వు

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 14 (ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 8 వార్డులకు గాను బీజేపీ మద్దతుదారులు 4 వార్డుల్లో విజయం సాధించి రాజకీయంగా తమ ప్రభావాన్ని చూపించారు. ఈ ఎన్నికల్లో రెండు వార్డులు !! దానం పున్నయ్య, చాగంటి మోనిక నాగరాజు ఏకగ్రీవంగా గెలుపొందారు. మరో రెండు వార్డుల్లో చవ్వ సురేష్, తీగల సైదులు విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ సహకారంతో బీజేపీ మద్దతుదారుడైన దానం పున్నయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికై సంచలనం సృష్టించారు. అలాగే బీజేపీ మద్దతుతో గులాబీ పార్టీ అభ్యర్థి అంకిరెడ్డి వీరాంజనేయులు సర్పంచ్‌గా గెలుపొందడం గ్రామ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దానం పున్నయ్య మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీనాయకత్వంలో దేశ రక్షణతో పాటు పేదలు, రైతులు, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. జీఎస్టీ తగ్గింపులతో మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో మోడీ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ మండలంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న బొల్లంపల్లి నుంచి హైవే వరకు రహదారి సమస్యను పరిష్కరిస్తామని, గ్రామంలో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను ప్రభుత్వంతో పోరాడి అయినా తీరుస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీకి రావాల్సిన గ్రాంట్లు, చిన్నమధ్య తరహా పరిశ్రమలకు సబ్సిడీతో కూడిన కేంద్ర నిధులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.



# స్థానికం ప్రశాంతం

..కాంగ్రెస్ 15 బీఆర్ఎస్ 9స్వతంత్రం. 6

బీబీనగర్, డిసెంబర్ 14





ప్రభాతవార్త:మండల వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 34 గ్రామపంచాయతీలకు గాను నాలుగు గ్రామపంచాయతీ లు ఏకగ్రీవం కాగా 30 గ్రామ పంచాయతీలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 30 గ్రామ పంచాయతీ గాను 41, 154 ఓట్లు ఉండగా ఓటు శాతం 91!! నమోదైనది. మండల వ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో భాగంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. మండల కేంద్రంలోని ఈకో ఫ్రెండ్లీ పోలింగ్ బూత్ ను జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి తో పాటు పలువురు అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు సందర్శించారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ లుగా మంది కాంగ్రెస్ 15 పార్టీ నుండి, బీఆర్ఎస్ 9 పార్టీ నుండి మంది స్వతంత్రం 6 మంది గెలుపొందారు. రాత్రి పొద్దుపోయే వరకు బీబీనగర్, కొండమడుగు, వెంకిర్యాల, రాఘవాపురం ఫలితాలు వెల్లడించలేదు.1. రావిపహాడ్ తండా ఏకగ్రీవం బానోత్ శంకర్ నాయక్. (బీఆర్ఎస్ పార్టీ)2. రామునిగుండ్ల తండాఏకగ్రీవంబానోత్ గోపి నాయక్ (కాంగ్రెస్ పార్టీ)3.




ఎర్రబెటు తండాఏకగ్రీవంబానోత్ సరోజ, (కాంగ్రెస్ పార్టీ) 4. పల్లెగూడెంఏకగ్రీవంఅప్పారెడ్డి బలరాం రెడ్డి.(కాంగ్రెస్ పార్టీ).5. బీబీనగర్ :6. రహీంఖాన్ గూడ : నవ్య స్మృతి అరవింద్ (టిఆర్ఎస్)7. వెంకిర్యాల :8. మక్త అనంతారం : ధర్నా బోయిన కేలేందర్ (కాంగ్రెస్)9. పడమటి సోమారం : బద్దం అంజయ్య. (బీఆర్ఎస్)10. బ్రాహ్మణపల్లి : కొలను వాణి కృష్ణారెడ్డి. (బీఆర్ఎస్)11. లక్ష్మీదేవిగూడెం :కొక్కల కొండ భాను సుధాకర్ (కాంగ్రెస్)12. రాఘవాపూర్ :13. జమీలా పేట : బండారి మహేందర్ (కాంగ్రెస్)14. జియాపల్లి : ఎరుకల జమున బాలకృష్ణ (బీఆర్ఎస్)15. జియాపల్లి తండా : ధరావత్ గోవింద్ (బీఆర్ఎస్ )16. కొండమడుగు :17. మహాదేవ్ పూర్ : దండెం అనిత ప్రభాకర్ (కాంగ్రెస్)18. జైనపల్లి : నక్కిర్త హేమలత గణేష్ (బీఆర్ఎస్)19. రాయరావు పేట : బొర్ర రమేష్ (స్వతంత్ర)20. నెమరగోముల : ఎర్రబోతు స్వర్ణలత. క్రిష్ణ (కాంగ్రెస్)21. మీది తండా : రమావత్ సురేష్. ( కాంగ్రెస్ )22. గూడూరు : బింగి అలివేలు శ్రీనివాస్ (కాంగ్రెస్)23. అన్నంపట్ల : రావుల రాజు (స్వతంత్ర)24. గుర్రాలదండి : ధరావత్ గోపి (కాంగ్రెస్)25. నీల తండా : భానోతు శాంతి రమేష్ (బీఆర్ఎస్)26. పెద్ద పలుగు తండా: భానోత్ లీలా జగన్నాథం. ( స్వతంత్రం)27. జంపల్లి : ఏర్పుల మనోహర నాగరాజు( కాంగ్రెస్)28. చిన్నరావులపల్లి : కొమెరి శ్రీకాంత్ (బీ ఆర్ఎస్)29. బట్టుగూడెం : దాసమొని లత శ్రీశైలం (స్వతంత్ర)30. రుద్రవెల్లి : జిలకపల్లి సరళ అశోక్ రెడ్డి (కాంగ్రెస్ )31. ముగ్దంపల్లి : సిగ నరేష్. ( స్వతంత్ర)32. గొల్లగూడెం : పర్వతి మాధవి కుమార్ (కాంగ్రెస్)33. మధారం: మండడి వెంకట్ రెడ్డి ( కాంగ్రెస్ )34. రావిపహాడ్: మేడబోయిన వెంకటేష్ (స్వతంత్ర)




## గట్టికల్లు గ్రామ సర్పంచ్ చెవ్వు హేమలత కాశి విజయ దుందుభి

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14



మండలం గట్టుకల్ గ్రామంలోని చెవ్వు హేమలత కాశీనాథం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన చెవు హేమలత బిఆర్ఎస్ అభ్యర్థి పై గణ విజయం సాధించి గట్టికల్లు గ్రామ ప్రజలకు ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆశీర్వాదంతో అభివృద్ధి చేసి జిల్లాలోనే నెంబర్ వన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాకు ఇంతటి బాధ్యతను అప్పజెప్పిన గట్టిగల్లు గ్రామ ప్రజలకు సదా రుణపడి ఉంటానని అలాగే వారి అమూల్యమైన ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## భువనగిరి మండల సర్పంచ్ విజేతలు

టిఆర్ఎస్ 13 కాంగ్రెస్ 03 సిపిఎం 01

భువనగిరి రూరల్ డిసెంబర్ 14 ప్రభాతవార్త

:భువనగిరి మండల పరిధిలోని 34 గ్రామపంచాయతీలకు గాను స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఆదివారం వెలువడిన ఫలితాలలో విజేతలు వీరేహనుమాపురం టిఆర్ఎస్ అభ్యర్థి నాగపూరి సువర్ణ కృష్ణ, కాంగ్రెస్ అభ్యర్థి ఉపసర్పంచిగా లింగారెడ్డి విజయం,బియన్ తిమ్మాపురం టిఆర్ఎస్ అభ్యర్థి ఎడ్ల వెంకటరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక,తాజ్పూర్ టిఆర్ఎస్ అభ్యర్థి రేఖల సంతోష్ శ్రీనివాస్ విజయం,నందనం టిఆర్ఎస్ అభ్యర్థి నాగెల్లి గిరిజ రమేష్ గౌడ్ విజయం,నమాత్ పల్లి టిఆర్ఎస్ అభ్యర్థి అతికం అరుణ లక్ష్మీనారాయణ గౌడ్ విజయం,తుక్కాపురం బిఆర్ఎస్ అభ్యర్థి జనగాం పాండు విజయం,నాగిరెడ్డిపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి జక్కా రాఘవేందర్ రెడ్డి విజయం,బొల్లేపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి గోదా రమాదేవి శ్రీనివాస్ విజయంచందుపట్ల బిఆర్ఎస్ అభ్యర్థి కంకల లలిత కృష్ణ విజయం,వీరవల్లి బిఆర్ఎస్ అభ్యర్థి తోటకూరి శంకరయ్య విజయం,చీమల కొండూరు సిపిఎం అభ్యర్థి పల్లెర్ల అంజయ్య విజయం, పెంచికల్పాడు



కాంగ్రెస్ అభ్యర్థి విజయం కూనూరు కాంగ్రెస్ అభ్యర్థి పాశం శివానంద్ విజయం, కేసారం బిఆర్ఎస్ అభ్యర్థి కమ్మగొని మనోహర నరసింహ విజయం, వడాయి గూడెం బిఆర్ఎస్ అభ్యర్థి నీలా శిరీష ఓం ప్రకాష్ గౌడ్ విజయం, సిరి వేణి కుంట బిఆర్ఎస్ అభ్యర్థి పడాల వెంకటేష్ విజయం సాధించారు. కడపటి వార్తలు అందే సమయానికి టిఆర్ఎస్ 13, కాంగ్రెస్ 03, సిపిఎం 01

## కొండాపురం గ్రామ సర్పంచ్ కనుకుట్ల మంజుల అశోక్ గెలుపు

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14

రాయపర్తి మండలం కొండపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గం అభ్యర్థి కనుకుట్ల మంజుల అశోక్ ముదిరాజు బి ఆర్ఎస్ అభ్యర్థి చిర్రా దేవేంద్ర పోటీలో పాల్గొనగా వారి మీద భారీ మెజారిటీతో కనుకుంట్ల మంజుల అశోక్ విజయం సాధించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేసుకుంటున్నాను.ఇట్టి విజయాన్ని అందించిన కొండాపురం గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ నన్ను ఇంత మెజారిటీ అందించి సర్పంచి పదవిపై కూర్చోబెట్టినందుకు అదే నమ్మకంతో కొండపురాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజా శ్రీనివాస్ గెలుపు తథ్యం

తెలంగాణ ఉద్యమ నేత కత్తెరపల్లి దామోదర్

డిసెంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఆదివారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి శ్రీమతి తడక నీరజశ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ ఉద్యమ నేత గ్రామ ఎన్నికల ఇన్చార్జి కత్తెరపల్లి దామోదర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలే తడక నీరజ శ్రీనివాస్ ను గెలిపిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వంగేటి వేణు, ఈసంపల్లి కరుణాకర్ మండ సంజయ్ గౌడ్, కాకాణి శ్రీధర్, గుర్రపు రవికుమార్ తుప్పరి రమేష్, అర్షి మధుకర్, కావాటి రాజు శేఖర్, ప్రవీణ్, రామస్వామి, ఉప్పలయ్య, యువజన నాయకులు వార్డ్ మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.

## వరద బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే నాయిని

సుమారు 2000 కుటుంబాలకు రేషన్ సరుకుల పంపిణ

అక్టోబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో తీవ్రంగా దెబ్బతిన్న వరద బాధిత కుటుంబాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రేషన్ సరుకులు పంపిణీ చేశారు. వరదల వల్ల ఇళ్లు, జీవనోపాధి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2000 కుటుంబాలకు అవసరమైన రేషన్ సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 11వ డివిజన్లో జరిగిన పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వరదల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిన సుమారు 500 కుటుంబాలకు రేషన్ సరుకులు స్వయంగా అందజేశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వం మరియు తమ వంతు సహాయం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. వరదల నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు సహాయ చర్యలు చేపట్టినప్పటికీ, అది సరిపోదన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా నెస్ స్టీల్ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపి, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ చొరవకు స్పందించిన నెస్ స్టీల్ సంస్థ సహకారంతో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన భారీ వర్షాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అదనపు సహాయం అందించాలనే ఉద్దేశంతో స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడడం జరిగిందన్నారు. ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా మళ్లీ నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి వంటి చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు రెడ్డి , నెస్ స్టీల్ సంస్థ ప్రతినిధులు బోస్కో,ఇన్నారెడ్డి , స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు సంగీత్, నాయకులు కమల్, సమద్, యూస్సీ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్ట దేవస్థానంలో ఈఓ ఆకస్మిక తనిఖీలు

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 14,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానం శివాలయం ఎదురుగా గల పాత ప్రసాదం టికెట్ కౌంటర్ స్థలంను సందర్శించి పరిశీలించారు. ఈ స్థలాన్ని భక్తులకు మరింత ఉపయోగకరంగా వినియోగించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులతో దేవస్థానం ఈఓ మాట్లాడి, ప్రసాదం పంపిణీ నాణ్యత, క్యూల నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తుల నుండి వచ్చిన సూచనల మేరకు సంబంధిత విభాగాలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ప్రసాదం విభాగంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, భక్తులతో కలిసి ప్రసాదం కౌంటర్లను పరిశీలించారు. సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరు, భక్తులతో వారి ప్రవర్తనను గమనించి, కౌంటర్ల వద్ద భక్తులతో మాట్లాడి ప్రసాదం నాణ్యతపై సమీక్షించారు. ప్రసాదం నాణ్యతను ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉంచాలని ప్రసాదం విభాగ అధికారులను ఆదేశించారు. నాణ్యతలో లోపాలు కనుగొనబడితే కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కౌంటర్లలో టికెట్ స్కానింగ్ విధానాన్ని కూడా పరిశీలించారు. భక్తుల



అభిప్రాయాల ప్రకారం అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కియోస్క్ ప్రాంతాలను పరిశీలించి, కియోస్క్ యంత్రాల పని తీరును సమీక్షించారు. భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ ప్రాంతంలో మరో కొత్త కియోస్క్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయ ప్రాంగణంలో రానున్న వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి సమబండించిన ప్రాంతంను పరిశీలించి, భక్తుల సౌకర్యం, శ్రేయస్సు కోసం మెరుగైన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన సూచనలు చేశారు.దాతల విభాగం లో కూడా ఆకస్మిక తనిఖీ నిర్వహించి, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. దాతల విభాగంలో అందుబాటులో ఉన్న వివిధ పథకాల వినియోగంపై భక్తులతో మాట్లాడారు. ఆ విభాగంలోని సిబ్బంది భక్తులకు అన్ని పథకాలు, వాటి లాభాలను స్పష్టంగా, మర్యాదపూర్వకంగా వివరించాలని ఆదేశించారు. ఇట్టి జారీ చేసిన ఆదేశాలపై సంబంధిత అన్ని విభాగాలు తక్షణమే చర్యలు తీసుకుని, భక్తులకు మెరుగైన సేవలు, పారదర్శకత, సంతృప్తిని అందించేలా పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం, సేవల నాణ్యత, పారదర్శకతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు . భక్తుల నుండి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని, అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ తక్షణమే సరిదిద్దు చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి లోపాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓ స్పష్టం చేశారు.ఇట్టి తనిఖిలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, ఎస్‌పీఎఫ్ సిబ్బంది, ఇతర దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే.. గ్రామాల అభివృద్ధి

**కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్ద తుగా ఎమ్మెల్యే ప్రచారం**

ఏన్కూరు,డిసెంబర్ 14, ప్రభాత వార్త



:కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండలం లోని బద్రుతండా.. మేడేపల్లి..ేంపల్లెవాడ.. తూతక్క లింగన్నపేట..కేసుపల్లి..కోదండరాంపురం తండా..రాజలింగాల.. తిమ్మా రావుపేట.. సూర్య తండా..రాయ మాదారం.తదితర గ్రామాలలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థు లను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో శాసనసభ్యు లు మాలోతు రాందాస్ నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సం బంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి..మన చేతుల్లోనే ఉందని. కావు న పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ..కాంగ్రెస్ పార్టీ బలపరిచి న అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే గ్రామాలు నిజమైన అభివృద్ధి దిశగా దూసుకుపోతాయని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్ర భుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు.ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు..సంక్షేమ పథకాలతో ప్రజల్లో వి శ్వాసం పెరిగిందని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేక ప్రజలను మోసం చేసిందని ఆయన గుర్తు చేశారు.మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం..ఉచిత కరెంటు..పేదల కు సన్న వడ్లపై బోనస్..కటింగ్ లేని వడ్లు కొనుగోలు..రెండు లక్షల రుణమాఫీ..ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు(10 లక్షలు)..రేషన్ కార్డులు..ఇళ్ల పథకం సహా పలు ప్రయోజనాలను ఆయన వివరించారు.రెండేళ్లలో ప్రజా ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి పనులకు నాంది పలికిందన్నారు.ఈ వేగం కొనసాగాలంటే..గ్రామపంచాయతీలలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్,మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,వేములు కృష్ణ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ని మ్మల నాగేశ్వరరావు,మేడా ధర్మారావు,తాళ్లూరి నవీన్,మొగిలి నాగరాజు, రామకృష్ణ, నల్లమల శివకుమార్,మాదినేని లెనిన్,సేవియా, సాయి రోహిత్,సామేలు,గాలిబ్, నన్నే ఖాన్, పాల్గొ న్నారు.

# హోదా కాదు..బాధ్యత..సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడు

**.గ్రామ అభివృద్ధికి కంకణ బద్ధుడై ఉండాలి.**

**వచ్చే నిధులతో అన్ని వార్డులకు సమాన అభివృద్ధి.**

**అదనపు నిధుల కోసం కృషి చేయాలి.**

**సెటిల్ మెంట్ లు.. భూదందాలతో పదవికి మచ్చ తేవద్దు.**

**సర్పంచ్ విధులు..కర్తవ్యాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

ఏన్కూరు,డిసెంబర్ 14, ప్రభాత వార్త

:సర్పంచ్ సాబ్..పేరులోనే కాదు..పదవికి సైతం ఆ పవర్ ఉంటుంది.అందుకే ఆ పదవి కోసం పోటీ పోటీ నెలకొంటుంది.ఎంతకైనా ఖర్చు చేసేందుకు సిద్ధ ప డుతుంటారు.మొన్నటి వరకు జరిగిన తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో..బరిలో నిలిచి గెలిచినవారు సంతోషంగా ఎగిరిగంతేయగా..ఓడిన వారు నిరాశ చెందారు. కాగా గెలుపొందిన సర్పంచ్లు..ఐదేళ్లపాటు గ్రామాభివృద్ధికి పాటు పడాల్సి ఉంటుంది.వరిపాలన..అభివృద్ధి..ఆర్థిక నియంత్రణ..పరిశు భ్రత..పన్నుల సేకరణ..గ్రామసభ..అత్యవసర పరిస్థితుల్లో నిర్ణయాలు తీసు కునే హక్కు..స్వేచ్ఛ ఉంటాయి.ఊరి అభివృద్ధికి ఏయ్యే నిధులు ఎంతెంత వ స్తుంటాయి..? ఇంకా ఎక్కడి నుంచి రాబట్టుకోవాలి..? అనే విషయాలపై కొత్త గా ఎన్నికైన సర్పంచులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.పదవి అంటే.. హోదా కాదు.ఒక బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుంది.సర్పంచ్ చేపట్టే విధులు..కర్తవ్యాలపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం. సర్పంచ్ అంటే.. గ్రామ ప్రథమ పౌరుడు :సర్పంచ్ అంటే కేవలం ఐదేళ్లపాటు పదవిలో ఉండే వ్యక్తి కాదు..గ్రామ ప్రథమ పౌరుడు..గ్రామ భవిష్యత్తులకు బాటలు వేసే మార్గ నిర్దేశకుడు.దేశానికి ప్రథ మ పౌరుడిగా..రాష్ట్రపతి ఎలా అయితే వ్యవహరిస్తారో..అలా గ్రామానికి స ర్పంచ్ ప్రథమ పౌరుడు.గ్రామపంచాయతీ సర్పంచ్..గ్రామానికి ప్రథమ పౌరు డు.ఊరి అభిఅభివృద్దే ప్రధాన కర్తవ్యంగా..పనిచేయాల్సి ఉంటుంది.ఇందు కోసం ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకోవడంతోపాటు వచ్చిన నిధులతో



గ్రామంలో ఉన్న అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుంది.నిధుల సమీకరణ..వచ్చే నిధులతో అవసరం..అత్యవసరం పను లు గుర్తిస్తూ పల్లెల్లో సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యంగా పనులు చేపట్టా ల్సి ఉంటుంది.ఇందుకోసం నూతన పంచాయతీరాజ్ చట్టం 2018లో ప్రత్యే కంగా పొందు పరిచారు.సర్పంచ్ విధులు..బాధ్యతలు..ప్రతి నెలలో వచ్చే మొదటి సోమవారం వార్డు సభ్యులతో కలిసి పాలక వర్గం సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది.గ్రామానికి మంజూరయ్యే నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు రూపొందించు కొని వాటిని మెజార్టీ సభ్యుల అంగీకారంతో ఆమోదం తెలుపుకొని..పనులు చేయాల్సి ఉంటుంది.పథకాల అమలు..పనులు గుర్తింపు తదితరాలపై గ్రామ సభలు సైతం సర్పంచ్ అధ్యక్షతన రెండు నెలలుకోసారి నిర్వహించాలి.ప్రభు త్వ పథకాలు..గ్రామ అభివృద్ధి పనులు..ఆదాయ వ్యయాల వివరాలను ప్రజ ల ముందు ఉంచి.. పారదర్శకంగా వ్యవహరించాలి.గ్రామ సబే అసలైన ప్రజా వేదిక.వీటి తోపాటు పరిశుభ్రత పనులు.. వీధిదీపాలు..విద్యుత్ లైన్లు..నీటి స రఫరా సరిగా జరుగుతుందా..లేదా చూడాల్సి ఉంటుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామంలోని అర్హులందరికీ అందేలా కృషి చేయాల్సి ఉం టుంది.వ్య వసాయానికి అవసరమైన నీరు.. విద్యుత్తు విత్తనాలు అందేలా చూడడం.. గ్రామంలోని చెరువులు..అడవులు వంటి సహజ వనరులను కాపాడుకోవడం కూడా సర్పంచ్ కీలక బాధ్యతలే..వీటితోపాటు గ్రామానికి చెందిన రికార్డులు చూడడంతో పాటు పంచాయతీ పరిధిలో ఏ అధికారి నుంచైనా..ఏసమాచా రాన్నైనా తెలుసుకునే అధికారం ఉంటుంది.వీటితో పాటు పన్నులు వసూ లు చేపట్టడం..వార్షిక ఖాతాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాల్సి ఉంటుంది. గ్రామానికి వచ్చే నిధులు..గ్రాంట్ లు..గ్రామానికి ప్రధానముగా కేంద్రం నుంచి15వ ఆర్థిక సంఘం నిధులు వస్తుంటా యి.వీటికి సమానంగా ఆర్థిక సంఘం నుంచి సైతం నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. గ్రామ జనాభా ఆధారంగా..ఒక్కొక్క వ్యక్తికి రూ.400600 లెక్కల చొప్పున నిధులు వస్తుంటాయి.జనాభాతో పాటు గ్రామ పరిశుభ్రత..ప థకాల అమలు..స్వయం సమృద్ధి ఆధారంగా..మరింత ఎక్కువ నిధులు వి డుదల అయ్యే ఏ అవకాశం ఉంటుంది.వీటికి తోడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద సైతం నిధులు వస్తుంటాయి.గ్రామంలో ఎంత మేరా పనులు చేపడితే వాటికి అదనంగా 40 శాతం నిధులు గ్రామాభివృద్ధికి విడుదలవుతుంటాయి. వీటితో పాటు గ్రాంట్ లు అదనం..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే విధులతోపాటు జీపీలు నేరుగా పన్నుల వసూలు..నీటి పన్నుల వసూలు తోపాటు సొంత ఆదాయము సమకూరనుండి. సర్పంచ్ రాజీ నామా.. తొలగింపు.సర్పంచ్ కు బాధ్యతలు న్నట్లయితే..విస్మరిస్తే తొలగించే అవకాశాలు సైతం పంచాయతీరాజ్ చట్టంలో పొందుపరి చారు.సర్పంచ్ అవినీతి..అధికార..దుర్వినియో గానికి పాల్పడితే జిల్లా కలెక్టర్ సర్పంచ్ ను పదవి నుంచి తొలగించ వచ్చు. గ్రామసభలు ఏడాదిలో కనీసం రెండుసార్లు నిర్వహించకున్నా..జీ పీ ఆడిట్ పూర్తి చేయకున్నా..సైతం పదవి కోల్పోతాడు.ఒకవేళ రాజీనామా చే యాల్సి వస్తే..ముందుగా గ్రామ పంచాయతీకి నోటీసు ఇవ్వాలి.

# మండలంలో సర్పంచులుగా గెలుపొందిన వారు వీరే

**మునగాల ,డిసెంబర్14, ప్రభాతవార్త :**

మండల వ్యాప్తంగా ఆదివారం 21 గ్రామపంచాయతీలకు జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి, మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉండగా మండల పరిధిలోని ఈదుల వాగు తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం అయింది, దీంతో 21 గ్రామ పంచాయతీలకు ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు జరగగా, మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి వరకు కొనసాగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మండలంలోని 21 గ్రామ పంచాయతీల పూర్తి ఫలితాలు వెలుపడ్డాయి, దీనిలో భాగంగా కలకోవ మండవ వెంకటాద్రి సిపిఎం, జగన్నాథపురం బొల్లం యమున సిపిఎం, నారాయణ గూడెం కాంపాటి వెంకటేశ్వర్లు సిపిఎం, కొక్కిరేణి దాసరి శ్రీను సిపిఎం, నరసింహులు గూడెం కొంచెం ,ఇందిర సిపిఎం, బరాకత్ గూడెం చెల్లా గురవయ్య టిడిపి, మాధవరం ఆరేసురేందర్ రెడ్డి బి ఆర్ఎస్, వెంకటరాంపురం బుషి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్, నేలమర్రి రాంపంగు సుందరయ్య బిఆర్ఎస్, తిమ్మారెడ్డిగూడెంపాలకూరి రాములమ్మ బిఆర్ఎస్, రేపాల మొగిలిచర్ల సత్యనారాయణ బిఆర్ఎస్, తాడువాయి కొలిశెట్టి రంబాయమ్మ కాంగ్రెస్,గణపవరం అమరబోయిన మట్టయ్య కాంగ్రెస్, కృష్ణానగర్ బేతం లలిత కాంగ్రెస్, ముకుందాపురం కొల్లాపూరి రాములమ్మ కాంగ్రెస్, ఆకుపాముల విలాస కవి వసుంధర కాంగ్రెస్, సీతానగరం బాదావత్ వీరయ్యకాంగ్రెస్, విజయ రాఘవపురం సుంకర పిచ్చయ్య కాంగ్రెస్, కోదండరాంపురం బొబ్బిలి లావణ్య కాంగ్రెస్ రెబల్, నరసింహాపురం వేమూరి సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థి తదితరులు గెలుపొందారు.

# స్వతంత్ర అభ్యర్థి నాగరాజు మృతి

**నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:**

ఎన్నికల పోలింగ్ జరుగుతుండగా ఓ స్వతంత్ర అభ్యర్థి మృతి చెందిన ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన దామాల నాగరాజు (40) పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. సూర్యాపేట జిల్లా కోదాడ లోని ఓ ప్రవేట్ కాలేజీలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త**

రెండో విడత పంచాయతీ ఎన్నికల పోరు ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల నిర్వహణకు సంబందించి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో పకడ్బంధి ఏర్పాట్లు చేయగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అయింది. చలి తీవ్రత ఉన్నప్పటికీ తెల్ల వారు జాము నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు బారులు తీరారు. ఎన్నికలు జరుగుతున్న తీరును నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎప్పటికప్పుడు ఆరా తీశారు. దామరచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్షి ్మ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పోలింగ్ కేంద్రంలోని ఒక బూతు లోపల ఎక్కువ మంది ఓటర్లు నిలబడి ఉండడంపై ప్రిసైడింగ్ అధికారి సంధ్య పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిరక్ష ్యల్లి వహించినదుకు పి ఓ సంధ్యకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని సహాయ



ఎన్నికల అధికారిని ఆమె ఆదేశించారు. అనంతరం ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడి, ఓటు వేసేందుకు తీసుకువచ్చిన గుర్తింపు కార్డుల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, పోలింగ్ కేంద్రాల నుండి బాలెట్ బాక్స్ లను ఎస్టిఓలకు తరలించి భద్రపరిచే బాధ్యత ఎంపీడీవోలదే నన్నారు.

## మిర్యాలగూడ డివిజన్ లో 88.78 శాతం పోలింగ్ నమోదు

**మిర్యాలగూడ డిసెంబర్ 14 ప్రభాతవార్త**

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఆదివారం రెండో విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. డివిజన్ పరిధిలోని 10 మండలాల్లో కలిపి 88.78 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు పేర్కొన్నారు. అత్యధికముగా మాడ్గులపల్లిలో 92.34శాతంమిర్యాలగూడ మండలంలో అత్యాలపంగా 85.79 శాతం పోలింగ్. మండలాల వారీగా పోలైన ఓట్ల శాతం ఇలా ఉన్నాయి.అడవిదేవులపల్లి మండలం లో 13915 ఓట్లు ఉండగా 12,687 (91.17) ఓట్లు పోలయ్యాయి. అనుముల లో 20,349 ఓట్ల కు గాను 18,587(91.34) దామరచర్ల 40313 ఓట్ల కు గాను 35898(89.05), మాడ్గులపల్లి లో 24212 ఓట్లకుగాను19357(92.34) శాతం, మిర్యాలగూడ మండలంలో 53537 ఓట్లకుగాను45928(85.79), నిడమానూరు 36094 ఓట్లకు గాను 32075(88.87), పెద్ద వూర



32742 ఓట్ల కు గాను 28496(87.03), త్రిపురారం 31763ఓట్ల కు గాను 28124 (88.54), తిరుమలగిరి సాగర్ 26082 ఓట్లకు గాను 23276(82.94) వేములపల్లి 20568 ఓట్లకు గాను 18424 (89.58) ఓట్ల చొప్పున పోలయ్యాయి. మొత్తం 299576 ఓట్ల కు గాను 265852 ఓట్లు పోలయ్యాయి. సగటున 88.74 ఓటు శాతం నమోదు అయింది. అత్యధికముగా మాడ్గులపల్లి మండలంలో 92.34 అత్యాలపంగా మిర్యాలగూడ 85.79 శాతం ఓట్లు నమోదు అయ్యాయి.

## జిల్లాలో రెండవ విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**91.72 శాతం పోలింగ్ నమోదు**

జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో..జిల్లాలో రెండవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతం గా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. ఆదివారం జిల్లాలోని భువనగిరి వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి, రామన్న పేట మండలంలో జరిగిన రెండవ విడుత ఎన్నికల సందర్భంగా91.72 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు.జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.రెండవ విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష ్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 17 తేదీన 3వ విడత ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు కానీ ఎవ్వరు విజయోత్సవ ర్యాలీలు, జరుపుకోవద్దని,గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలు ఎన్నికలు జరిగిన తర్వాత కూడా, కోడ్ ముగిసిందని ప్రకటించే వరకు కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు.నియమ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పని అన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**మోతె డిసెంబర్ 14 ప్రభాత వార్త.**



.మోతె మండలంలో పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.ఆదివారం మండల పరిదిలో నామవరం గ్రామంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని ,కౌంటింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మద్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రాల ఆవరణంలో ఉన్న ప్రతి ఒక్కరికి టోకెన్లు జారీ చేసి ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు. నామవరం గ్రామ పంచాయితీలో 10 వార్డుల్లో 2508 ఓట్లు ఉండగా ఉదయం 10.45 గంటల వరకు 63 శాతం పోలింగ్ పూర్తైందని ఆర్ ఓ వెంకటకృష్ణారెడ్డి అన్నారు. ఈయన వెంట మండల ప్రత్యేకధికారి సీతారాంనాయక్, ఎంపిడిఓ ఆంజనేయులు, తహశీల్దార్ వెంకన్న , ఆర్ఐ కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో సర్పంచికి సభ్యులకు సన్మానం

**.తిరుమలగిరి డిసెంబర్ 14 ప్రభాతవార్త.**



అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో యూత్ సీనియర్ సభ్యులు బోయపల్లి కిషన్ గ్రామ సర్పంచిగా ఎన్నిక అయిన సందర్భంగా మరియు యూత్ సభ్యులు రెండవ వార్డ్ మెంబర్ కాకర్ల సరిత రమేష్ పదవ వార్డ్ మెంబర్ కొడిదల రాజు,బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పాక మహేష్ ను ఘనంగా అభ్యుదయ యువజన సమైక్య యూత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు కోలా యాకన్న,గౌరవ అధ్యక్షులు కాకర్ల రమేష్ యూత్ మాజీ అధ్యక్షులు దయా యాదవ్,కోలా మహేష్,యూత్ ఉపాధ్యక్షులు పాలబిందెల ఉమేష్,ప్రధాన కార్యదర్శి కారుపోతుల సంతోష్ కుమార్,యూత్ సీనియర్ సభ్యులు భీంరెడ్డి అనంతరెడ్డి, పయంల సురేష్,సురేందర్ రెడ్డి,కోల మధు,కోలా మహేష్,నక్క నాగరాజు,పాక అవిలయ్య,నక్క మహేష్,శీరీ సమీర్,తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి గ్రామంలో కోతులు-కుక్కల బెడద

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 14 (ప్రభాత వార్త)**

అర్వపల్లి గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా మారి ప్రజలను వణికిస్తోంది. ఒకవైపు కోతుల కాట్లు, మరోవైపు వీధి కుక్కల దాడులతో గ్రామ ప్రజలు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గత నెల రోజుల వ్యవధిలోనే కోతులు సుమారు 20 మందిని కరిచిన ఘటనలు నమోదయ్యాయి.ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలంటే భయంతో వెనుకడుగు వేస్తున్న పరిస్థితి నెలకొంది. కాసర్లపహాడ్-దేవాలయం రోడ్డు వైపు కోతుల గుంపులు ప్రజలపై దాడులు చేస్తుండగా, చౌరస్తాలోని ప్రయాణికులు, వ్యాపారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.అదే సమయంలో గ్రామంలో వీధి కుక్కల బెడద కూడా పెరగడంతో కుక్క కాట్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు ఇప్పటికీ స్పందించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.కోతులు, కుక్కల బెడదను వెంటనే నివారించేందుకు అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అర్వపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364